


జోడు రమేష్ కుమార్
చీఫ్ బ్యూరో
+91 99592 92159



KADILIMCHE VAARTHA Telugu daily

# కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

NATIONAL NEWS CHANNEL

సంపుటి : 06 సంచిక : 97 పేజిలు : 08, వెల రూ. 5రూ/ మంగళవారం- 23 - సెప్టెంబర్- 2025

Ananthapuramu. Vijayawada. Tirupati. Visakhapatnam. tadepalligudem. Guntur. Kurnool. Nellore. Srikakulam. Rajamahendravaram. Kadapa. Ongole. Chittoor. Hyderabad. mahabubnagar.


## కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన మాజీ సీఎం వైఎస్ జగన్




- పన్నుల వ్యవస్థలో ఇదొక విప్లవాత్మక పరిణామం ప్రశంస
- సామాన్య ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుందని వ్యాఖ్య
- ప్రయోజనాలు తుది వినియోగదారులకు చేరాలని ఆశాభావం
- ఆర్థిక వ్యవస్థకు ప్రోత్సాహం లభిస్తుందని వెల్లడి

# జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం: సీఎం చంద్రబాబు

- జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.
- బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే లక్ష్యమని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు.
- స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు.




అమరావతి, సెప్టెంబర్ 22: జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8వేల కోట్ల లాభం కలుగుతుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. ఇవాళ(సోమవారం) జీఎస్టీ సంస్కరణలపై ఏపీ అసెంబ్లీలో మాట్లాడారు సీఎం చంద్రబాబు.

దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి..

## టీటీడీ పరకామణి అక్రమాలపై సిట్ వేస్తున్నామన్న లోకేశ్



- వైసీపీ హయాంలో కేసును నీరుగార్చారని విమర్శ
- 106 కేసులను ఎదుర్కొని మెగా డీఎస్సీ విజయవంతం చేశామని వెల్లడి

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) పరకామణి విభాగంలో జరిగిన అవకతవకలపై ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఈ కేసును నీరుగార్చారని, అసలైన దొంగను అరెస్ట్ చేయకుండా కేవలం 41ఏ నోటీసులు ఇచ్చి వదిలేశారని ఆయన ఆరోపించారు. ఈరోజు అసెంబ్లీ ప్రాంగణంలో విలేకరులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడిన లోకేశ్.. జగన్ బృందం మిగతా..2లో

## కాంగ్రెస్?కు అది బాగా అలవాటు అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా!:

కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ స్వాభావికమైన అలవాటు - ప్రధాని విమర్శలు



ఢిల్లీ : కష్టతరమైన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ పార్టీకున్న 'స్వాభావికమైన అలవాటు' అని, దీని వల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. అరుణాచల్?ప్రదేశ్?లోని ఇటానగర్?లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించిన మోదీ, ఇందిరా గాంధీ పార్క్?లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, 'నవరాత్రి మొదటి రోజు నుంచి జీఎస్టీ 2.0 అమల్లోకి రావడం, దైనందిన వస్తు, సేవల రేట్లు తగ్గడంతో, పండుగ సీజన్?లో ప్రజలు డబుల్ బొనాంజా పొందుతారని' మోదీ పేర్కొన్నారు. "ఢిల్లీ నుంచి ఈశాన్య భారతదేశాన్ని అభివృద్ధి చేయలేమని నాకు తెలుసు. అందుకే నేను కేంద్ర మంత్రులను, అధికారులను ఈ ప్రాంతానికి తరచుగా పంపించా. నేను స్వయంగా 70 సార్లు ఇక్కడకు వచ్చాను. అయితే కాంగ్రెస్?కు ఒక సహజమైన అలవాటు ఉంది. అది ఏమిటంటే, వారు ఎప్పుడూ అభివృద్ధి పనులు చేపట్టరు. ఒక వేళ ఏ పనైనా కష్టమని అనిపిస్తే, దానిని వదిలేస్తారు. కాంగ్రెస్? పార్టీకి ఉన్న ఈ అలవాటు వల్ల అరుణాచల్?ప్రదేశ్?తోపాటు ఈశాన్య రాష్ట్రాలన్నింటికీ గణనీయమైన స్థాయిలో హాని కలిగింది. కొండలు, అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం సవాల్?తో కూడుకున్న పని. అందుకే కాంగ్రెస్ ఈశాన్యాన్ని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి, దీని అభివృద్ధిని మరిచిపోయింది. కానీ మా హయాంలో ఒకప్పుడు రోడ్లు నిర్మించడం అసాధ్యం అని భావించిన ప్రాంతాల్లో ఇప్పుడు ఆధునిక రహదారులు నిర్మితమయ్యాయి." మిగతా..2లో

## సమస్యలు తీరకుంటే స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి




కేటీఆర్‌ను కలిసిన నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఆర్ఆర్ఆర్ బాధితులు

ఆర్ఆర్ఆర్ బాధితులు ఐక్యంగా ఉండాలన్న కేటీఆర్

స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరిస్తే సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని వ్యాఖ్య

హైదరాబాద్: ప్రభుత్వం మీ సమస్యలను పరిష్కరించని పక్షంలో స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది

- మొరాకో పర్యటనలో భారతీయ సమాజాన్ని ఉద్దేశించి రాజ్ నాథ్ ప్రసంగం
- పీవోకే ప్రజలు మేం కూడా భారతీయులమే అంటున్నారని వెల్లడి
- పీవోకే తనంత తానే భారత్ లో విలీనం అవుతుందని వ్యాఖ్యలు





పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ను స్వాధీనం చేసుకునేందుకు యుద్ధం చేయాల్సిన అవసరం లేదని, అది తనంతట తానుగానే భారత్‌లో విలీనం అవుతుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకేలో పరిస్థితులు మారుతున్నాయని, అక్కడి ప్రజలే పాకిస్థాన్ పాలన నుంచి విముక్తి కోరుకుంటున్నారని ఆయన స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న ఆయన, అక్కడి భారతీయ సమాజాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. పీవోకేలో ప్రజలు పాకిస్థాన్ పాలనపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, స్వేచ్ఛ కోసం ఉద్యమిస్తున్నారని ఆయన తెలిపారు. "పీవోకేలో డిమాండ్లు ఇప్పటికే మొదలయ్యాయి.

## గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

గుజరాత్‌లోని పోర్‌బందర్ జెట్టీ వద్ద ఓ నౌకలో భారీ అగ్నిప్రమాదం

బియ్యం, పంచదార లోడుతో సోమాలియా వెళ్లాల్సి ఉండగా ఘటన

వేగంగా వ్యాపించిన మంటలు



గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో తీవ్ర కలకలం రేగింది. జెట్టీ వద్ద నిలిపి ఉంచిన ఓ భారీ సరుకు రవాణా నౌక అగ్నికి ఆహుతైంది. మంటలు వేగంగా వ్యాపించి నౌక మొత్తాన్ని చుట్టుముట్టడంతో పరిస్థితి అదుపు తప్పింది. తీరంలో పెను ప్రమాదం జరగకుండా నివారించేందుకు, అధికారులు మండుతున్న నౌకను సముద్రంలోకి నెట్టివేశారు. వివరాల్లోకి వెళితే, జామ్‌నగర్‌కు చెందిన హెచ్‌ఆర్‌ఎం అండ్ సన్స్ అనే సంస్థకు చెందిన ఈ నౌకలో పంచదార, బియ్యం వంటి సరుకులు ఉన్నాయి. ఈ లోడుతో నౌక సోమాలియాలోని మిగతా..2లో

## వందే భారత్ వచ్చేస్తోంది - ఈ రైళ్లను ఆపేయండి!'

గంటల తరబడి నిలిపే రైళ్లతో ప్రయాణికుల అసహనం

ప్రధాన స్టేషన్ అయినా ప్రాధాన్యత లేని భువనగిరి

విజ్ఞప్తులు చేసినా స్పందనలేని అధికారులు



హైదరాబాద్: 'ఎంకి పెళ్లి సుబ్బి చావుకు వచ్చింది' అన్నచందంగా వందే భారత్ సూపర్ ఫాస్ట్ రైళ్ల రాకపోకల మూలంగా ప్యాసింజర్లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లను గంటల కొద్ది ఆపడంపై విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మధ్యాహ్న టైంలో యాదాద్రి భువనగిరి, ఆలేరు, కాజీపేట, జనగామ, వరంగల్‌కు వెళ్లే ప్రయాణికులు గోల్కొండ రైలు ఎక్కాలంటేనే వామ్మో అని అంటున్నారు. ఆర్టీసీ బస్సుల్లో సీట్లు దొరక్క రైలు ఆశ్రయిస్తే గంటల తరబడి నిలిపివేస్తున్నారు. చేరాల్సిన టైమ్ పెంచుతూ రైల్వేశాఖ ప్రయాణికులకు చుక్కలు చూపుతోంది. మిగతా..2లో

## హీరోయిజం చూపిస్తున్నావా.. ఎక్కడికి రావాలో చెప్పు నేనే వస్తా: రెచ్చిపోయిన కవిత




- గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతల బాధితులను ఇవాళ కవిత పరామర్శించారు.
- వచ్చే నెల 6వ తేదీ లోపు బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

హైదరాబాద్ : శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సంచలన ఆరోపణలు చేశారు. అరెకపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాల సంగతేంది? అని ప్రశ్నించారు. గాజుల రామారంలో హైడ్రా కూల్చివేతల బాధితులను ఇవాళ కవిత పరామర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..

# తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ అభివృద్ధిపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి అధికారులు తీసుకువచ్చారు.

ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు.

మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.




హైదరాబాద్, సెప్టెంబర్ 22 : తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్ ఏరియా అభివృద్ధిపై సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(సోమవారం) వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు ప్రతిపాదనలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు అధికారులు. ఐదు ప్రధాన అంశాల ప్రాతిపదికన అభివృద్ధి ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సీఎంకు వివరించారు అధికారులు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్‌ను

## అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న పొన్నం




- విదేశాల్లో ఉన్న 100 మంది భారతీయ సీఈఓలు దేశానికి సేవ చేయాలని పిలుపు
- తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని విదేశాల్లోని రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి

అమెరికాతో దౌత్య సంబంధాలను సమర్థంగా నిర్వహించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా విమర్శించారు. ప్రస్తుత పరిస్థితుల్లో అమెరికాలోని కఠిన నిబంధనల వల్ల ఉన్నత చదువులు, ఉద్యోగాల కోసం వెళుతున్న మన దేశ విద్యార్థులు, యువత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

మొదటి పేజీ తరువాయి

## టీటీడీ పరకామణి అక్రమాలపై సిట్ వేస్తున్నామన్న లోకేశ్

దేవుడి దగ్గర నాటకాలు ఆడటం వల్లే, ఆ దేవుడే వారికి తగిన శిక్ష వేశాడని ఘాటుగా వ్యాఖ్యానించారు. ఈ కేసులో మరిన్ని వాస్తవాలు వెలుగులోకి రావాల్సి ఉందని, తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారంలోనూ కీలక ఆధారాలు లభిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ప్రజా-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) విధానంలో అభివృద్ధి పనులు చేపడుతుంటే, వాటిని ప్రైవేటీకరణగా చిత్రీకరిస్తూ జగన్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని లోకేశ్ విమర్శించారు. సామాన్యులకు వేగంగా, మెరుగైన సేవలు అందించేందుకే వైద్య కళాశాలలు, విమానాశ్రయాలు, రోడ్ల నిర్మాణంలో పీపీపీ విధానాన్ని అనుసరిస్తున్నామని వివరించారు. అధికారంలో ఉన్నప్పుడు ఏ పనీ చేయని జగన్, ఇప్పుడు తాము చేస్తుంటే అడ్డుకోవడం సరికాదన్నారు. తన అనుచరులకు ఇచ్చిన కాంట్రాక్టులు చేజారిపోతున్నాయనే కడుపుమంటతోనే జగన్ ఇలా ప్రవర్తిస్తున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అక్టోబరు నుంచి రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు ఆకర్షించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, 20 లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. జనవరి నాటికి క్వాంటమ్ కంప్యూటర్ అందుబాటులోకి వస్తుందని, తాత్కాలికంగా దాని కార్యకలాపాలను విట్ యూనివర్సిటీ నుంచి నిర్వహిస్తామని తెలిపారు.

## యుద్ధం అక్కర్లేదు... పీవోకే మనదే అవుతుంది: రాజ్ నాథ్ సింగ్

మీరు నినాదాలు వినే ఉంటారు. 'నేను కూడా భారతీయుడినే' (మెయిన్ భీ భారత్ హూన్) అంటూ అక్కడ నినాదాలు మిన్నంటున్నాయి. కాబట్టి మనం బలప్రయోగం చేయాల్సిన అవసరం రాదు" అని రాజ్‌నాథ్ వివరించారు. ఐదేళ్ల క్రితం కశ్మీర్ లోయలో సైనికులతో మాట్లాడినప్పుడు కూడా ఇదే విషయాన్ని తాను చెప్పానని ఆయన గుర్తుచేశారు. పీవోకేను తిరిగి చేజిక్కించుకునే అవకాశాన్ని కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ సిందూర్' సమయంలో చేజార్చుకుందంటూ విపక్షాలు విమర్శలు చేస్తున్న తరుణంలో రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. మే 7న జరిగిన ఆ ఆపరేషన్‌లో భారత్‌కు పైచేయి ఉన్నప్పటికీ, కేవలం కాల్పుల విరమణ ఒప్పందంతో సరిపెట్టుకుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఇదే ప్రసంగంలో, ఇతర దేశాల చర్యలపై భారత్ సంయమనంతో వ్యవహరిస్తుందని రాజ్‌నాథ్ పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత ఎగుమతులపై 50% సుంకాలు విధించినా, రష్యా నుంచి చమురు కొనుగోలు చేసినందుకు 25% జరిమానా విధించినా తాము వెంటనే స్పందించలేదని అన్నారు. "విశాల హృదయం ఉన్నవారు ప్రతీదానికి వెంటనే స్పందించరు" అంటూ ఆయన భారత దౌత్య వైఖరిని పరోక్షంగా సమర్థించుకున్నారు.

## గుజరాత్ తీరంలో మంటల్లో చిక్కుకున్న నౌక

బొసాసో నగరానికి బయలుదేరాల్సి ఉంది. అయితే, జెట్టీ వద్ద ఉండగానే ఒక్కసారిగా నౌకలో మంటలు చెలరేగాయి. అవి క్షణాల్లోనే విస్తరించి భారీ ఎత్తున ఎగసిపడ్డాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైరింజన్లతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మంటలను అదుపులోకి తెచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. దీంతో, జెట్టీకి, సమీపంలోని ఇతర నౌకలకు ప్రమాదం జరగకుండా ఉండేందుకు అధికారులు ఓ కీలక నిర్ణయం తీసుకున్నారు. మంటల్లో కాలిపోతున్న నౌకను తీరం నుంచి దూరంగా సముద్రంలోకి తరలించారు. ప్రస్తుతం ఈ ఘటనకు గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.

## కొత్త జీఎస్టీ శ్లాబులపై స్పందించిన
## మాజీ సీఎం వైఎస్ జగన్

దేశవ్యాప్తంగా నేటి నుంచి అమల్లోకి వచ్చిన కొత్త జీఎస్టీ (వస్తు, సేవల పన్ను) శ్లాబులపై ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్ స్పందించారు. జీఎస్టీలో చేపట్టిన క్రమబద్ధీకరణను ఆయన స్వాగతించారు. సరళమైన, న్యాయమైన పన్నుల వ్యవస్థను రూపొందించే దిశగా ఇది ఒక విప్లవాత్మక అడుగు అని ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్' వేదికగా తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ కొత్త విధానం వల్ల వస్తువులు, సేవలు ప్రతి పౌరుడికి మరింత సులభంగా, అందుబాటు ధరల్లో లభించేందుకు మార్గం సుగమం అవుతుందని జగన్ పేర్కొన్నారు. "జీఎస్టీ పునర్నిర్మాణం సరళమైన, న్యాయమైన పన్ను వ్యవస్థ వైపు ఒక విప్లవాత్మక అడుగు. వస్తువులు, సేవలను ప్రతి పౌరుడికి మరింత సరళంగా, సరసమైనదిగా మార్చడానికి ఈ చర్యలు ఎంతో తోడ్పడతాయి" అని ఆయన అన్నారు. అమలు ప్రక్రియలో తొలినాళ్లలో కొన్ని ఫిర్యాదులు, నిర్వహణలో లోపాలు ఉండవచ్చని అభిప్రాయపడుతూనే, ఇదొక నిరంతర ప్రక్రియ అని జగన్ తెలిపారు. అంతిమంగా దీని ప్రయోజనాలు సామాన్య వినియోగదారులకు కచ్చితంగా చేరుకుంటాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. "ఇది కచ్చితంగా ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి, మరింత పెట్టుబడులకు అవసరమైన ప్రోత్సాహాన్ని ఇస్తుంది" అని ఆయన తన పోస్టులో వివరించారు.

## సమస్యలు తీరకుంటే
## స్థానిక సంస్థల ఎన్నికలు బహిష్కరించండి

నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు చెందిన ఆర్ఆర్ఆర్ బాధితులు సోమవారం తెలంగాణ భవన్‌లో కేటీఆర్‌ను కలిసి తమ సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్ఆర్ఆర్ బాధితులంతా ఐక్యంగా ఉండాలని సూచించారు. స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తే మీ సమస్య ఢిల్లీ వరకు వెళుతుందని ఆయన అన్నారు. సమస్యలపై మాట్లాడటానికి తమకు అసెంబ్లీలో మైక్ ఇవ్వడం లేదని ఆరోపించారు. కత్తి వాళ్ల చేతిలో పెట్టి యుద్ధం బీఆర్ఎస్‌ను చేయమంటే ఎలా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతల భూముల్లో నుంచి రోడ్డు వెళ్లకుండా అలైన్‌మెంట్ మార్చడం కొత్తేమీ కాదని అన్నారు. గతంలో ఔటర్ రింగ్ రోడ్డు వేసినప్పుడు కూడా అష్టవంకర్లు తిప్పారని విమర్శించారు. గతంలో ఓఆర్ఆర్‌కు భూసేకరణ సమయంలో భూమికి బదులు భూమిని ఇచ్చారని గుర్తు చేశారు. ట్రిపుల్ ఆర్ వల్ల భూమి కోల్పోతున్న రైతులకు భూమి కావాలంటే పోరాటం చేయవచ్చని కేటీఆర్ అన్నారు. అలైన్‌మెంట్ శాస్త్రీయంగా ఉండాలని ఉద్యమం చేద్దామని ఆయన అన్నారు.

## తెలంగాణ రైజింగ్ కోర్ అర్బన్
## అభివృద్ధిపై సీఎం రేవంత్ స్పెషల్ ఫోకస్

ఏర్పాటు చేయాలని దిశానిర్దేశం చేశారు. మల్టీ స్టోరేజ్ బిల్డింగ్స్, ఫైర్ సేఫ్టీ అంశాలపై పలు సూచనలు చేశారు ముఖ్యమంత్రి. వీధి దీపాలకు సోలార్ విద్యుత్ వినియోగం, కొత్తగా పునరుద్ధరిస్తున్న చెరువుల వద్ద పైలట్ ప్రాజెక్టుగా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు అంశాన్ని పరిశీలించాలని సీఎం సూచించారు. కోర్ అర్బన్ రీజియన్‌లో వీధుల ఆధునీకరణ, సుందరీకరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు సీఎం రేవంత్‌రెడ్డి. కోర్ అర్బన్ రీజియన్ పరిధిలోని పబ్లిక్ టాయిలెట్స్ నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు ముఖ్యమంత్రి. విద్యుత్ సబ్ స్టేషన్ల అప్ గ్రేడేషన్‌తో పాటు, విచ్చలవిడిగా ఉన్న ట్రాన్స్ ఫార్మర్లను స్ట్రీమ్ లైన్ చేసి రీ-లొకేట్ చేయాలని దిశానిర్దేశం చేశారు సీఎం. మంచినీటి, మురుగునీటి వ్యవస్థపై నిర్వహణ వేర్వేరుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమతుల విషయంలో వివిధ విభాగాల మధ్య సమన్వయం ఉండేలా చూసుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

## అమెరికా నిబంధనల వల్ల మన వాళ్లు ఇబ్బందులు
## ఎదుర్కొంటున్నారన్న పొన్నం

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లో పర్యటించిన సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మన దేశానికి చెందిన సుమారు 100 మంది ప్రముఖులు ఇతర దేశాల్లోని కంపెనీలకు సీఈఓలుగా పనిచేస్తున్నారని పొన్నం ప్రభాకర్ గుర్తుచేశారు. వారి తెలివితేటలు, సేవలు మన దేశ అభివృద్ధికి ఉపయోగపడాలని ఆయన ఆకాంక్షించారు. పరిశ్రమల స్థాపనకు ఇక్కడి ప్రభుత్వాలు రెడ్ కార్పెట్ పరుస్తున్నాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా, విదేశాల్లో స్థిరపడిన తెలంగాణ వాసులు తిరిగి రాష్ట్రానికి వచ్చి పెట్టుబడులు పెట్టాలని, తద్వారా గ్రామీణ ప్రాంతాల్లో పారిశ్రామిక, సాంకేతిక అభివృద్ధికి చేయూతనివ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అంతకుముందు, మంత్రి పొన్నం ప్రభాకర్ తన కుటుంబ సభ్యులతో కలిసి హుస్నాబాద్‌లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద జరుగుతున్న సుందరీకరణ పనులతో పాటు, సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను కూడా ఆయన పరిశీలించారు.


## కాంగ్రెస్?కు అది బాగా అలవాటు- అందుకే ఈశాన్య రాష్ట్రాలు పరిస్థితి ఇలా!:

మొదటి పేజీ తరువాయి

"ఒకప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. ఇది అరుణాచల్?ప్రదేశ్?కు గర్వకారణమైన గుర్తింపు. హొలోంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్? నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా ఢిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. దీని వల్ల విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుంది" అని ప్రధాని మోదీ అన్నారు.

### కాంగ్రెస్? అందుకే పట్టించుకోలేదు!

అరుణాచల్?ప్రదేశ్?లో కాంగ్రెస్?కు కేవలం 2 లోక్?సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోదీ ఆరోపించారు. "2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్? మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ట్?. మా ఏకైక మంత్రం 'నాగరిక్? దేవో భవ' (పౌరుడే మాకు దేవుడు)" అని మోదీ అన్నారు. "మా హయాంలో అరుణాచల్?ప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఈ రోజు ప్రకటించిన కొత్త విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని ప్రధాన విద్యుత్? ఉత్పత్తిదారుగా మారుస్తాయి. వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. తక్కువ ధరకే విద్యుత్ సౌకర్యం అందిస్తాయి. అలాగే విద్య, వైద్యం, వ్యాపారం, ప్రయాణ సౌకర్యాలు ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చి, వారి జీవితాన్ని సులభతరం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోంది."



\- ప్రధాని మోదీ

ప్రధాని మోదీ సోమవారం అరుణాచల్?ప్రదేశ్?లోని షి యోమీ జిల్లాలోని యార్జెప్? నదిపై 2 జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్?లో ఒక కన్వెన్షన్? సెంటర్?కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 2030 నాటికి భారత్? 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోదీ తెలిపారు.

### ఇకపై ఢిల్లీకి ఈశాన్యం దూరం కాదు!

ఇకపై ఢిల్లీ (కేంద్ర ప్రభుత్వం)కి ఈశాన్య ప్రాంతం దూరం కాదని, గత దశాబ్దకాలంలో కేంద్ర మంత్రులు ఈ ప్రాంతాన్ని కనీసం 800 సార్లు సందర్శించారని, తరచూ మారుమూల ప్రాంతాల్లో ఉంటున్నారని మోదీ అన్నారు. "ప్రధానిగా నేను ఈశాన్య రాష్ట్రాలకు 70 కంటే ఎక్కువ సార్లు వచ్చాను. గతవారమే, నేను మిజోరం, మణిపూర్?, అసోంలలో పర్యటించాను. ఈశాన్యం హృదయపూర్వకంగా మాకు దూరంగా లేదు. మేము ఢిల్లీని మీ ఇంటి ముందుకు తీసుకువచ్చాం. దేశంలో మొదటిసారిగా సూర్యోదయాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్?ప్రదేశ్?. దశాబ్దాల నిర్లక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుంటోంది" అని మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోదీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్?లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్?, ఇంటర్నెట్?, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తాం" అని మోదీ అన్నారు.

### జీఎస్టీ సంస్కరణలు

"అరుణాచల్?ప్రదేశ్?లో తన పర్యటన మూడు ముఖ్యమైన సందర్భాలతో అనుసంధానమైందని- అవి నవరాత్రి ప్రారంభం, జీఎస్టీ సంస్కరణల అమలు, అభివృద్ధి ప్రాజెక్టుల ఆవిష్కరణ. నయా జీఎస్టీ సంస్కరణల వల్ల పండుగ సీజన్?లో ప్రజలకు రెట్టింపు ప్రయోజనాలు లభిస్తాయి. ముఖ్యంగా మహిళలకు ఇది ఆర్థికంగా ఎంతో సహాయపడుతుంది" అని మోదీ చెప్పారు. మునుపటి కాంగ్రెస్ ప్రభుత్వాలు పన్నులను పెంచుతూ ప్రజలపై ఆర్థిక భారాన్ని మోపేదని, కానీ తమ ప్రభుత్వం పన్నుల భారాన్ని తగ్గించి, ప్రజలకు ఉపశమనం కల్పించదని మోదీ పేర్కొన్నారు.


## జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం: సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొనాలని.. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీపై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు.

### జీఎస్టీపై యాక్షన్ ప్లాన్..

'జీఎస్టీపై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ చెప్పారు. జీఎస్టీ ఫలితాలు పేదలు, అన్నివర్గాల స్టేక్ హోల్డర్లకు చేర్చాలి. దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం. దీని అమలుకు ఒక కమిటీ వేశాం. హెచ్ఆర్డీ మంత్రి లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ వేశాం. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేద, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ4లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికీ బెనిఫిట్ వస్తుంది. మన రాష్ట్రానికి రూ.8వేల కోట్ల లబ్ది ఉంటుంది. చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుంది. ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుంది. మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది. మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి. సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుంది. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు.. అది మన సమాజ అభివృద్ధికి హామీ' అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు..



### జీఎస్టీపై అవగాహన...

'ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. చాలా వరకూ 15వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరినీ ఇన్వాల్వ్ చేస్తాం. 10వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం. అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం. అక్టోబర్ 9న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. బిల్డింగ్ వర్కర్లతో అక్టోబర్ 11న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం. విలేజ్ సెక్రటేరియట్, రైతు సేవా కేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరినీ ఏర్పాటు చేసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్, ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలు, సెలబ్రెటీలతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉపసంఘం ఇంక్లూడ్ చేస్తుంది. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలి' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## వందే భారత్ వచ్చేస్తోంది - ఈ రైళ్లను ఆపేయండి!'

మొదటి పేజీ తరువాయి

ప్రయాణికుల విలువ అయిన టైం వృథా : సికింద్రాబాద్ - యాదాద్రి భువనగిరి - కాజీపేట జంక్షన్ రైలు మార్గంపై విశాఖపట్నం, నాగ్‌పూర్‌లకు వెళ్లే 2 వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు ప్రతి రోజూ ఉదయం, మధ్యాహ్నం ఒంటి గంట మధ్య రాకపోకలు సాగిస్తుంటాయి. ఈ 2 రైళ్లను కేవలం సికింద్రాబాద్ ఆ తరువాత వరంగల్ రైల్వే స్టేషన్‌లలో మాత్రమే నిలుపుదల చేస్తున్నారు. వీటి కోసం కాజీపేట జంక్షన్ వయా భువనగిరి నుంచి సికింద్రాబాద్‌కు, సికింద్రాబాద్-భువనగిరి-కాజీపేటల మధ్య ప్రయాణం చేయాల్సిన గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లను అదే పనిగా గంటల తరబడి ఆపేస్తున్నారు. దీనివల్ల ప్రయాణించే టైం పెరగడమే కాకుండా ప్రయాణికుల విలువైన సమయం వృథా అవుతోంది. రైల్వే ట్రాక్‌లు సరిపడా ఉన్నా ఎందుకు ఇలా నిలిపేస్తున్నారని అధికారులను అడిగితే సమాధానం ఇవ్వడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆందోళన చెందుతున్న సూపర్ ఫాస్ట్ రైలు ఎక్కే ప్రయాణికులు : యాదాద్రి భువనగిరి రైల్వేస్టేషన్‌లో డిజిటల్ డిస్‌ప్లే కోచ్ పొజిషన్ సిస్టం లేకపోవడంతో మ్యాన్‌వల్‌గానే రైల్వే టీసీ సిబ్బంది రైళ్లకు సంబంధించిన రిజర్వేషన్ కోచ్‌ల సమాచారం చదివేస్తున్నారు. ఇలా చేయడం వల్ల నిమిషం సేపు నిలిచే సూపర్ ఫాస్ట్ రైలు ఎక్కే ప్రయాణికులు గాబరా పడుతున్నారు. వెంటనే డిజిటల్ డిస్‌ప్లే ఏర్పాటు చేయాలని ఎన్ని విజ్ఞప్తులు వెళ్లినా అధికారులు పట్టించుకోవడం లేదని సమాచారం. భువనగిరికి ప్రాధాన్యం లేదా? : భువనగిరి రైల్వే స్టేషన్‌లో ఉన్న 3 ప్లాట్ ఫారాలపై మొత్తం 26 రైళ్లు మాత్రమే నిలుపుదల చేస్తున్నారు. వాటిలో 4 ప్యాసింజర్లు, 8 సూపర్ ఫాస్ట్‌లు, 14 ఎక్స్‌ప్రెస్‌లు ఉన్నాయి. దక్షిణ్, సిర్పూర్ కాగజ్ నగర్, గౌతమి, కృష్ణా, పుష్‌పుల్, కాకతీయ, గోల్కొండ, భాగ్యనగర్, ఈస్ట్‌కోస్ట్, బీదర్, ఇంటర్‌సిటీ రైళ్లు మాత్రమే ఆగుతున్నాయి. వందే భారత్, శాతవాహన, తెలంగాణ, పద్మావతి తదితర రైళ్లు ఆగడం లేదని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సికింద్రాబాద్‌కు సుమారు 49 కిలోమీటర్ల దూరంగా ఉండే శ్రీయాదగిరి లక్ష్మీ నరసింహ స్వామి కొలువైన భువనగిరి జిల్లా ప్రధాన రైల్వే స్టేషన్‌కు దక్షిణ మధ్య రైల్వే (ద.మ.రై.) ప్రాధాన్యం ఇవ్వకపోవడంపై ప్రయాణికులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇలా పక్షపాత ధోరణి వీడి వెంటనే భువనగిరి రైల్వే స్టేషన్?లో సూపర్ ఫాస్ట్‌లు, ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఎక్కువ సేపు నిలిపివేయడం ఆపివేయాలని ప్రయాణికులు రైల్వే అధికారులను డిమాండ్ చేస్తున్నారు.



## హీరోయిజం చూపిస్తున్నావా?..
## ఎక్కడికి రావాలో చెప్పు నేనే వస్తా: రెచ్చిపోయిన కవిత

మొదటి పేజీ తరువాయి

అరెకపూడి గాంధీ కబ్జా చేసిన 12 ఎకరాలను తొలగించాలన్నారు. కూలీ చేసుకొనే వాళ్ల ఇళ్లను కూల్చేస్తూ హీరోయిజం చూపిస్తున్నారా?అని హైడ్రా తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దోళ్లను వదిలి పేదలపై ప్రతాపమా? కోర్టు చెప్పినా సరే ఆదివారం ఇళ్లు కూల్చుతారా? అంటూ హైడ్రాపై ఫైర్ అయ్యారు. పండుగ పూట పేదల ఉసురు తీసుకోకండని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రూ. 50 వేలు తక్షణ సాహాయం అందించాలని డిమాండ్ చేశారు. మళ్లీ హైడ్రా బుల్డోజర్ వస్తే నేనే అడ్డుగా నిలుచుంటానని హెచ్చరించారు. వెంచర్లు చేసి అమ్మటంతో చాలా మంది లక్షలు పెట్టి కొనుక్కున్నారు. వాళ్లకు ప్రభుత్వం డబ్బులు తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఎకరాల కొద్దీ పెద్దవాళ్లు చేసిన కబ్జాలు ప్రభుత్వానికి కనబడటం లేదా? పేదవాళ్ల భూములు మాత్రమే ప్రభుత్వానికి కనబడుతున్నాయా? ముందు వాటిని కూల్చాలన్నారు. వచ్చే నెల 6వ తేదీ లోపు బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకపోతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

### రేవంత్ సర్కార్ పై ఎంపీ ఈటల ఫైర్....

స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నుంచి వైఎస్ ప్రభుత్వంలో భూములు ఇచ్చారు. ఆనాడే కంచె వేసి ఉంటే ఈ భూములు కబ్జా అయ్యేవి కావన్నారు. పోచమ్మ బస్తీ చుట్టు పక్కల ఉన్న దాదాపు 4 వందల ఎకరాల్లో కబ్జాలు జరిగాయి. చాలా ప్రభుత్వాలు మారినప్పటికీ భూముల రక్షణను పట్టించుకోలేదని హైడ్రా హడావుడిగా వచ్చి పెద్ద వాళ్ల జోలికి పోకుండా...పేదల ఇళ్లను రాత్రికి రాత్రికి కూలగొట్టటం దారుణం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిన్న పిల్లలు ఉన్నారు. మరోపక్క పండుగ ఉంది. ఈ సమయంలో వారి ఇళ్లు కూలగొట్టటం అమానుషం అన్నారు. గతంలోనే కోర్టు శని, ఆదివారాలు ఎవరి జోలికి వెళ్లవద్దని స్పష్టంగా చెప్పింది. వాళ్లకు న్యాయం కోసం కోర్టుకు వచ్చే అవకాశం ఇవ్వాలని కోరింది. అయినప్పటికీ ఆదివారం రోజు ఇళ్లను కూలగొట్టారని మండిపడ్డారు. గ్యాస్ బిల్లు, కరెంట్ బిల్లు ఉన్న వాళ్ల ఇళ్లను కూడా కూలగొట్టారు. పిల్లలు, ముసలి వాళ్లు ఉన్న కూడా పట్టించుకోలేదని పైగా నోటీసులు ఇచ్చామంటూ అబద్దాలు చెబుతున్నారని దుయ్యబట్టారు.

### వీధి వ్యాపారుల కోసం ప్రత్యేక వెండింగ్ జోన్స్:



### సీఎం రేవంత్ రెడ్డి

ఇక్కడ మొత్తంగా 200 లోపు కుటుంబాలు మాత్రమే ఉన్నాయని వీరికి డబుల్ బెడ్ రూమ్ లు ఇవ్వాలన్నారు. బాధితులతో కలిసి వారి వివరాలు తీసుకొని నేనే వస్తా. ఎక్కడకి రమ్మంటారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రే మున్సిపల్ మంత్రిగా ఉండి గడీలో ఉంటున్నారని ఆఫీస్ కు, సెక్రటేరియేట్ కు రారావడం లేదన్నారు. ఎక్కడ బాధలు చెప్పుకోవాలి. ప్రజా పాలన పేరుతో సమస్యలు చెప్పుకోవాలని అంటున్నారు. రెండేళ్లలో ముఖ్యమంత్రి ఒక్కసారి మాత్రమే ప్రజాపాలన వద్దకు వచ్చారని విమర్శించారు. అసలు ప్రజలు తమ బాధలు ఎవరికీ చెప్పుకోవాలి. బాధితుల వివరాలు తీసుకుంటున్నామన్నారు.

## అక్కడ విగ్రహం లేకుండానే దేవీ నవరాత్రులు- అమ్మవారికి గన్ సెల్యూట్

గూరా? సైనికుల దుర్గాపూజ చాలా స్పెషల్- దేవీ శరన్నవరాత్రుల వేళ విగ్రహం లేకుండా పూజలు- భక్తిశ్రద్ధలతో కలశ స్థాపన- దుర్గామాతకు గన్ సెల్యూట్

దేవీ శరన్నవరాత్రులు సోమవారం ప్రారంభం కావడంతో దేశవ్యాప్తంగా ఆధ్యాత్మిక కోలాహలం నెలకొంది. సాధారణ భక్తులంతా దుర్గాదేవి తొమ్మిది రూపాల ఆరాధనలో లీనమవగా, ఒకచోట మాత్రం విగ్రహం లేకుండానే దుర్గామాతకు పూజలు చేస్తున్నారు. విగ్రహానికి బదులుగా కలశాన్ని స్థాపించి నవరాత్రి పూజలను మొదలుపెట్టారు. కలశ స్థాపన సందర్భంగా తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపి మరీ అమ్మవారికి భక్తిపూర్వక వందనాలను సమర్పించారు. ఈ సంప్రదాయాన్ని భారత్‌లోని గూరా? సైనికులు 1880వ దశకం నుంచి కొనసాగిస్తున్నారు. ఏటా దేవీ శరన్నవరాత్రుల వేళ 1వ రోజున, 7వ రోజున, 9వ రోజున అమ్మవారికి గన్ సెల్యూట్ చేస్తున్నారు. ఈసారి తొలిరోజున (సెప్టెంబరు 22న) ఏమేం చేశారు? గత 145 ఏళ్లుగా కొనసాగుతున్న ఈ సంప్రదాయంతో ముడిపడిన విశేషాలేమిటి? గూరా? సైనికులు ఎందుకు ఫేమస్? 'ఈటీవీ భారత్' కథనంలో తెలుసుకోండి.

బ్రిటీష్ కాలం నుంచే ఈ సంప్రదాయం

భారత్‌లోని గూరా? బెటాలియన్ సైనికులు ధైర్య సాహసాలకు మారుపేరు. 1815 సంవత్సరం నుంచే ఈ బెటాలియన్ ఉందని చెబుతుంటారు. మన దేశానికి స్వాతంత్ర్యం రాకముందు గూరా? బెటాలియన్ రెజిమెంట్లు బ్రిటీష్ ఇండియన్ ఆర్మీలో పనిచేసేవి. ఆ తర్వాత అవి భారత ఆర్మీలో చేరాయి. గూరా? బెటాలియన్ సైనికులు నీతి, నిజాయితీ, ధైర్య సాహసాలకు నిలువెత్తు నిదర్శనాలు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో భద్రతా బలగాలు నిర్వహించిన ఆపరేషన్లలో, వీఐపీలకు భద్రత కల్పించే వ్యవహారాల్లో ఈ విషయం చాలా సార్లు నిరూపితమైంది. దుర్గామాత ప్రసాదించే శక్తి వల్లే తాము ఇంత బాగా పనిచేస్తున్నామని గూరా? బెటాలియన్ సైనికులు ప్రగాఢంగా విశ్వసిస్తారు. అందుకే ఝూర?ండ్ రాజధాని రాంచీలోని గూరా? బెటాలియన్ సైనికులు 1880వ దశకం నుంచి ఏటా దేవీ శరన్నవరాత్రులను నిర్వహించడం మొదలుపెట్టారు.

### గూరా? సైనికులు
### పేర్లు మారినా- సంప్రదాయం కొనసాగుతోంది!

మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక 'గూరా? బెటాలియన్' పేరును 'బిహార్ మిలిటరీ పోలీస్'(బీఎంపీ)గా మార్చారు. బిహార్ రాష్ట్రం దక్షిణ భాగంలోని పలు జిల్లాలతో 2000 సంవత్సరం నవంబరు 15న ఝూర?ండ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం 'బిహార్ మిలిటరీ పోలీస్' (బీఎంపీ) పేరును 'ఝూర?ండ్ సాయుధ పోలీస్ 1'(జేఏపీ 1 - %జీూ% 1)గా మార్చారు. పేర్లు తరచుగా మారినప్పటికీ, గూరా? సైనికులతో కూడిన ఈ బెటాలియన్ తమ సంప్రదాయాన్ని యథావిధిగా కొనసాగిస్తోంది. గత 145 ఏళ్లుగా దేవీ శరన్నవరాత్రుల వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తోంది.

### దుర్గమ్మ పూజ చేస్తున్న గూరా? మహిళలు
### గూరా? సైనికుల దేవీ నవరాత్రి పూజలు

దుర్గామాత శక్తిని ప్రసాదించే దేవత. దేశానికి సేవ చేసేందుకు తమకు శక్తియుక్తులను ఇస్తున్నది దుర్గామాతే అని 'ఝూర?ండ్ సాయుధ పోలీస్ 1' 1) విభాగంలోని గూరా? సైనికులు ప్రగాఢంగా నమ్ముతారు. అయితే దేవీ నవరాత్రుల వేళ అమ్మవారిని ఆరాధించే వినూత్న సంప్రదాయం ద్వారా వీరు అందరి కంటే భిన్నంగా నిలుస్తున్నారు. దేవీ నవరాత్రుల వేళ అంతటా అమ్మవారి విగ్రహాన్ని నెలకొల్పుతారు. కానీ గూరా? సైనికులు దుర్గామాత శక్తికి ప్రతీకగా ఒక కలశాన్ని స్థాపిస్తారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. వీటిలో గూరా? సైనికుల కుటుంబాలన్నీ పాల్గొంటాయి. కలశ స్థాపన చేసే సమయంలో, వారు తుపాకులతో గాల్లోకి కాల్పులు జరిపి అమ్మవారికి భక్తిభరిత వందనాన్ని

# సంపాదకీయం

## దయనీయుడు కాకూడదు!

'మానవుడే మహనీయుడు, శక్తియుతుడు, యుక్తిపరుడు, మానవుడే మాననీయు'డంటాడు కవి ఆరుద్ర ఒక సినీ గీతంలో! సందేహమేముంది? ఆయనే అన్నట్టు, మంచిని తలపెడితే మనిషికి అడ్డే లేదు, దివిజ గంగ భువి దించిన భగీరథుడు మానవుడే, సృష్టికి ప్రతిసృష్టి చేయు విశ్వామిత్రుడు నరుడేబీ చంద్రలోకమైన, దేవేంద్రలోకమైన బొందితో జయించి భువికి తిరిగి రాగలిగినవాడూ మానవుడే! కానీ, అంతటి మహనీయుడు కూడా ఒక్కోసారి దయనీయుడైపోతాడు. ఎంతో ముందుకు చూడగలిగి కూడా తరచూ హ్రస్వ దృష్టికి లోనవుతాడు. పదిమందికీ మంచిని తలపెట్టేవాడు కూడా స్వప్రయోజనాన్ని మరిగి చివరికి సొంతానికే చేటు తెచ్చుకుంటాడు. సర్వతోముఖ వికాసం మనిషికి వరమే కానీ, తనకు తనే చెరుపు చేసుకునే బహుముఖ వైఫల్యం పెనుశాపం. అసాధారణ వర్షాల కారణంగా హిమాలయ ప్రాంత రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. హఠాత్తుగా అతివృష్టి, మెరుపు వరదలు, మట్టిపెళ్ళలు విరిగిపడటం వగైరా ఉత్పాతాల కారణంగా ఈ సంవత్సరం ఇప్పటికి దాదాపు మూడు వేల మంది మరణించారు, లక్షల కోట్ల విలువైన ఆస్తినష్టం సంభవించింది. అడ్డూ అదుపూ లేని పట్టణాభివృద్ధి, అడవుల నిర్మూలన, రోడ్ల నిర్మాణం, విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన మొదలైన అభివృద్ధి చర్యలను ఇందుకు కారణంగా పర్యావరణ వాదులు ఎత్తిచూపుతున్నారు. ఇటువంటివి లేని రోజుల్లో కూడా ఇలాంటి ప్రమాదాలు జరిగిన సంగతిని కొందరు ఉదాహరిస్తున్నారు. కారణమేమైనా ప్రాణనష్టం, ఆస్తినష్టం కళ్లముందు కటిక నిజాలు. పటిష్ఠమైన ముందస్తు హెచ్చరిక యంత్రాంగాన్ని ఇప్పటికీ ఏర్పరచుకోలేక పోవడం %-% దీనంతటి వెనుకా మహనీయుడైన మానవుడి పరంగా చెప్పుకోవలసిన ఒకానొక వైఫల్యం. దీనికితోడు, దేశంలో ప్రకృతి విపత్తులకు గురికాగల ప్రాంతాల గురించిన గణాంకాలు గుండె గుభేలుమనిపిస్తాయి. ఏకంగా 27 రాష్ట్రాలూ, కేంద్ర పాలిత ప్రాంతాలూ ఇందులోకి వస్తాయి. వ్యవసాయ యోగ్యమైన 68 శాతం భూమి ఏ క్షణంలోనైనా అనావృష్టికి గురికావచ్చు, 15 శాతం ప్రాంతంలో ఉన్నట్టుండి రాళ్ళవర్షం కురవచ్చు, 12 శాతం ప్రాంతంలో మెరుపు వరదలు సంభవించవచ్చు. ఈ విపత్తులు ఏటా పెరగడమే తప్ప తగ్గే అవకాశం లేదట! శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక అభివృద్ధిలో మానవుడి బుద్ధి ఎంతో చురుగ్గా పని పనిచేయడం ఎంతైనా శ్లాఘనీయమేబీ అభివృద్ధిని ప్రజలకు మరింత సుఖమయ జీవన యోగ్యంగా మలచే దిశగా శరవేగంతో కదలడమూ అభినందనీయమేబీ కానీ, దానిని అంటిపెట్టుకుని వచ్చే సమస్యల నివారణలో మాత్రం అతని అడుగు చురుగ్గా పడటం లేదు. దాంతో అభివృద్ధి అస్తవ్యస్తానికీ, అభద్రతకూ చిరునామా అవుతోంది. దేశంలోని మహా నగరాలలో రోడ్ల పరిస్థితే ఇందుకు మరో ఉదాహరణ. ఆయా నగరాలలో జనాభా పెరుగుదలా, కొత్త జనావాసాల విస్తరణా, రాకపోకల అవసరాలూ, వాహనాల పెంపూ విమాన వేగాన్ని అందుకున్నాయిబీ కానీ, ఆ దామాషాలో రోడ్ల నిర్వహణా, ఇతర వసతుల కల్పనలో ప్రభుత్వాల ప్రణాళికలు ఎడ్లబండి వేగంతో నడుస్తున్నాయి. అనేక నగరాలలో రాకపోకల రద్దీ ఎంతటి సమస్యాత్మక స్థాయికి చేరిందంటే, జనం గంటల తరబడి కాలాన్ని ట్రాఫిక్ జామ్ లోనే గడపవలసి వస్తోంది, ఎంతో విలువైన ఉత్పాదక సమయం రోడ్లపాలైపోతోంది. రకరకాల జీవనోపాధి పనుల మీద తిరిగే జనాలను అది మానసికంగా విపరీతమైన ఒత్తిడికి గురిచేసి ఆర్థిక సమస్యలతోపాటు ఆరోగ్య సమస్యలనూ తెచ్చిపెడుతోంది. ఈ ఏడాది తొలి అయిదారు మాసాల్లోనే దేశవ్యాప్తంగా నగరాల రోడ్లపై సంభవించిన దుర్ఘటన మరణాలు వేలసంఖ్యను దాటిపోయాయి. అయినాసరే, పౌరరవాణా సదుపాయాల అభివృద్ధీ వగైరాలు కాగితాల దశను దాటి కార్యరూపం ధరించడానికి ఏళ్లూపూళ్లూ పట్టిపోతోంది. మొత్తంమీద కవి చెప్పినట్టు గ్రహరాశుల నధిగమించి ఘనతారల పథము తొక్కగలిగిన మహనీయుడే తన లోకాన్ని సర్వతోభద్రంగా మార్చుకోవడంలో విఫలమవుతున్నాడు. మనిషి జైత్రయాత్రలో ఎక్కడో అడుగు తడబడి అపజయపు దారి పడుతోంది. తనను దయనీయుడిగా రూపుకట్టే ఆ తడబాటును సరిదిద్దుకుని మహనీయుడన్న ఖ్యాతి నిలుపుకోవడం మనిషి తక్షణావసరం



## మధునాపంతుల స్ఫూర్తి చిహ్నం ఆంధ్రీ కుటీరం

ఫ్రెంచి యానాం పట్టణ గ్రామానికి అతి సమీపంలో ఉన్న కుగ్రామం పల్లిపాలెం. ఇక్కడి నుంచే ఆంధ్ర పురాణం కావ్యకర్త మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారు తన సాహిత్య ప్రయాణాన్ని ప్రారంభించారు. ఆయనే దాదాపు ఏడున్నర దశాబ్దాల క్రితం ఈ ఊరిలో 'ఆంధ్రీ కుటీరం'ను ప్రారంభించారు. ప్రాంతాలతో సంబంధం లేకుండా అన్ని ప్రాంతాలకు చెందిన కవులు, రచయితలు ఈ గ్రామం వచ్చి, ఆంధ్రీ కుటీరంలో తమ సాహిత్య సంపదను పంచుకున్నారు. ఈ కుటీరాన్ని, దాని తరపున జరిగిన సాహిత్య సేవని ఇప్పుడు మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రి గారి తమ్ముడి కుమారుడు మధునాపంతుల సత్యనారాయణ నేటికీ కొనసాగిస్తున్నారు. ఆంధ్రీ కుటీరం నిర్వహణ గురించి, దాని ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ కార్యక్రమాల గురించి సత్యనారాయణ గారితో జరిపిన సంభాషణ ఇది. కోనసీమ జిల్లాలో మారుమూల ఉన్న ఈ పల్లిపాలెంలో ఆంధ్రీ కుటీరం గురించి, ఇక్కడికి వచ్చిన గొప్ప సాహితీవేత్తల గురించి, మీరు ఇప్పుడు చేస్తున్న కార్యక్రమాల గురించి చెప్పండి? కాకినాడ జిల్లా, కాజులూరు మండలం, పల్లిపాలెం మా స్వగ్రామం. శతాబ్దాల క్రితం ఇక్కడకు వచ్చి మా కుటుంబాలు స్థిరపడ్డాయి. భిషగ్రత్న మధునాపంతుల సత్య నారాయణ మూర్తి %-% లక్ష్మమ్మల ప్రథమ సంతానం కళా ప్రపూర్ణ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారు. ఆయన తమ్ముడు మధునాపంతుల సూరయ్య శాస్త్రి. సత్యనారాయణ శాస్త్రి గారు తన 14వ ఏట ఈ ఆంధ్రీకుటీరం స్థాపించారు. ఆంధ్రీ కుటీర లక్ష్యాలు%-% గ్రామంలో సాహిత్య చైతన్యం తీసుకురావడం, యువత దారి తప్పకుండా వారిని పఠనం వైపు, రచనల వైపు మళ్ళించడం, దళితులకు సంస్కృత విద్యాబోధన, అలాగే ఒక గ్రంథాలయ స్థాపన. ఆంధ్రీకుటీరం 1939లో 'ఆంధ్రి' అనే మాసపత్రికను ప్రారంభించింది. దీనికి పిఠాపురం ఆస్థాన కవి ఓలేటి వేంకట రామ శాస్త్రి సర్వాధ్యక్షులు. 'ఆంధ్రి' పత్రికకు చెళ్ళపిళ్ళ వెంకట శాస్త్రి మొదలుకొని గుర్రం జాషువా వంటివారు తమ రచనలు పంపి ప్రోత్సహించారు. అయితే 42 సంచికలు మాత్రమే వచ్చాయి. రెండవ ప్రపంచ యుద్ధం కారణంగా పేపర్ కొరత మొదలైన సమస్యల వల్ల పత్రిక ఆగిపోయింది. 'ఆంధ్రి' పత్రిక ద్వారా ప్రసిద్ధులైన రచయితలను పరిచయం చేస్తూ మధునాపంతుల సంపాదక వ్యాసాలు రాశారు. అవి అనంతర కాలంలో శతాధిక రచయితల సమాచారంతో 'ఆంధ్ర రచయితలు' అనే ప్రామాణిక గ్రంథంగా విడుదలయ్యింది.

మీ పెద్దనాన్నగారికి మీరు సాహిత్య వారసులు అనుకోవాలా? మీ కుటుంబంలో మరెవరైనా సాహిత్య సృజన చేసినవారున్నారా?

ఆస్తికైతే ప్రత్యకించి వారసులు ఉంటారు. కానీ సాహిత్యకారులకు ఆ రంగంలో విశేష కృషి చేస్తున్న వారంతా వారసులే. నా వరకు నేను భాషా ప్రవీణ చదువుకుని పండిత శిక్షణ పొంది తెలుగు ఎంఏ చేసి మూడు దశాబ్దాలు తెలుగు పండితుడుగా పనిచేసిన వాడినే. కుటుంబ వాతావరణం, సంస్కృతాంధ్రాలు చదివి ఉండడం నన్ను సాహిత్యంవైపు, తెలుగు పండితుడిగా ఉద్యోగం వైపు ప్రోత్సహించాయి. పద్యం రాయడం మొదలుపెట్టిన రోజుల్లో పెద నాన్నగారి 'ఆంధ్ర పురాణం' చేతికొచ్చింది. రాస్తే పెద్దనాన్నగారిలా పద్యం రాయాలి. లేకపోతే ఊరుకోవాలి. కానీ ఊరుకోలేకపోయాను. వచన కవిత్వం వైపు మళ్లాను. 70%-%80 దశకాలలో కాకినాడలో గొప్ప సాహిత్య వాతావరణం ఉండేది. సోమ సుందర్, అద్దేపల్లి వంటి వారు ఉత్సాహభరితంగా సాహిత్య కార్యక్రమాలు చేసేవారు. వాటిలో పాల్గొనడం నాకు మరింత స్ఫూర్తినిచ్చింది. అప్పుడప్పుడు నేను రాసిన వచన కవిత్వం పత్రికల్లోనూ, ప్రత్యేక సంచికల్లోనూ ప్రచురణ కావడం మరింత ప్రోత్సాహాన్ని అందించింది. మధునాపంతుల కుటుంబంలో సత్యనారాయణశాస్త్రి గారి మూడవ కుమారుడు మధునామూర్తి జర్నలిస్టుగా ఉద్యోగం చేస్తున్నాడు. వ్యాస రచనలు చేశాడు. మా చిన్నమ్మాయి మధునాపంతుల (ఆకొండి) రత్న కళిక కవిత్వం రాయడమే కాక 'ఆంధ్రి' పత్రికలపై పరిశోధన చేసి యంఫిల్ పట్టా పొందింది. మా తండ్రి 'మూక పంచశతి'ని అనువాదం చేసి 'దేవీ నవతి' పేరుతో ప్రకటించారు. మా తాతగారు 1927 లోనే ఆ కొండి రామమూర్తి గారి ఆయుర్వేద జీవితం మీద పెద్ద పుస్తకం రాశారు. ఆ విధంగా సత్యనారాయణ శాస్త్రి గారికి పూర్వమే సాహిత్య సృజన దిశగా అడుగులు వేసిన కుటుంబం మాది.

## మనసును తడిమే మన కథలు

కథలు రాయడమంటే ఏవో నాలుగు పాత్రలను పెట్టి, వారి మధ్య కొన్ని డైలాగులు రాసేయడం కాదు. కథ అంటే జీవితం. మన చుట్టూ జరిగే సంఘటనలు, సంఘర్షణలు. చాలామందే రాస్తారు కథలు.. సందేహమే లేదు. కానీ అన్ని కథలు మన హృదయాలను తాకలేవు, ఎప్పటికీ పదిలంగా స్థానం సంపాదించుకోలేవు. కేవలం కొన్ని కథలు మాత్రమే మనల్ని జీవితాంతం వెంటాడుతూ ఉంటాయి. ఆ కథలలోని పాత్రలు మనతో పయనిస్తూ సాగుతాయి. అలాంటి కథలను అందరూ రాయలేరన్నది జగమెరిగిన సత్యం.

### పాఠకుల గుండెలను తడిపిన నవల..


ఒక కథలో ఏం ఉండాలి, అసలు కథ ఎలా ఉండాలి. నాకు తెలిసి ఒక కథలో ఏదన్నా సమస్య ఉంటే, అందుకుగాను ముగింపులో ఒక పరిష్కారం ఉండాలి. ఒక బాధ ఉంటే కథ చివరికి వచ్చేసరికి ఆ యాతన తీరిపోవాలి. కొన్ని కథల్లో ముగింపును పాఠకులకే వదిలేస్తూ ఉంటారు. వారి వారి ఆలోచనా పరిధి, పుట్టి పెరిగిన వాతావరణం, విద్యా వివేకం ఆధారంగా వాళ్ల ఇష్టానుసారంగా కథకు శుభం కార్డు ఇలా పడితే బాగుండు అని వారు అనుకుంటారు. కానీ కథా రచయిత్రే కథ ఇలా ముగిస్తే బాగుండు అని భావించి .. ఆ చివరి వాక్యాలు కూడా రాస్తే .. భవిష్యత్తులో అటువంటి సమస్య, సందర్భం వచ్చినప్పుడు సులువుగా పరిష్కారం దొరుకుతుందని నా అభిప్రాయం.

### 'బతుకమ్మ'ను బతికించు!?

### అన్ని కథలూ మంచి ముగింపుతో..

ఇక ఈ 'అరవింద మరికొన్ని కథలు' విషయానికి వస్తే ఇది రచయిత్రి జ్యోతి మువ్వల తొలి కథా సంపుటి అన్నట్టుగా లేదు. సామాజిక అంశాలపై ఎప్పటికప్పుడు తన కవితలతో బాణాలను సంధించే జ్యోతి మువ్వల కథలలో కూడా అందెవేసిన చెయ్యి అని ఈ కథా సంపుటిని చదివిన ఎవ్వరికైనా అవగతం అవుతుంది. ప్రతీ కథలో తన మార్కును చూపిస్తూ, సమాజానికి మంచి సందేశమిస్తూ సాగారు. నేటి పరిస్థితులను, కలియుగ మానవులు ఎదుర్కొంటున్న ఎన్నో టెక్నాలజీ సంబంధిత కష్టాలను, వ్యసనాలను కళ్లకు కట్టినట్టు చూపించారు. అంతేకాదు సమస్యను సమస్యగానే వదిలేయకుండా వాటికి చక్కటి అమలయ్యే రీతిలో ఉపాయాలను సూచించారు. దాదాపు అన్ని కథలకు అద్భుతమైన సందేశాత్మక ముగింపులను ఇచ్చారు.

### పిలుస్తున్న నా పుస్తకాలు




### కుటుంబాల్లో అహం రేపే చిచ్చులు..

మొత్తం 19 కథలు అప్పుడే అయిపోయాయా అనిపించినట్లు సాగాయి. పుస్తక కవర్ పేజీ నుంచి చిరునవ్వులు చిందిస్తున్న రచయిత్రి ఫోటో వరకూ ఆకర్షణీయంగా ఉంది. ప్రముఖుల ముందు మాటలు కథలను త్వరితగతిన చదవాలన్న ఆత్రుతను పెంచాయి. చిరు పదాలతో జ్యోతి ఇచ్చిన స్పందన ఆమె సింప్లిసిటీని తెలుపకనే తెలిపింది. సాఫ్ట్‌వేర్ రంగంలో రాణించి, ఇప్పుడు సాహితీ రంగాన్ని ఏలుతున్న జ్యోతి మరెన్నో కథలు, కవితల పుస్తకాలను వెలువరించాలని, వాటిని చదివే మహాభాగ్యం మాకు కలగాలని కోరుకుంటున్నాను. ఇక కథల తోటలోకి వారు ఇచ్చిన దారి గుండా వెళితే ... ఒక్కో కథ ఒక్కో సమస్యపై కొరడా ఝుళిపించింది. సోషల్ మీడియా తెచ్చిన సమస్యలు, చిన్న చిన్న మాట పట్టింపుల వల్ల కుటుంబాల్లో రేగిన చిచ్చులు, అహం వల్ల అవి పెరిగి పెద్దవైన వైనం, ఒకరిని చూసి మరొకరు ఈర్ష్య పడడం, తండ్రి ఆస్తి కోసం వెంపర్లాడే సంతానం .. ఇవన్నీ నేటి జీవన స్థితిగతులను అద్దం పట్టినట్టు చూపిస్తాయి.

### శబ్దాలు పలికిన పుటల కావ్యం..

### పున్నమిలో చందమామలా అరవింద

ఈ పుస్తక టైటిల్ కథైన 'అరవింద' పున్నమిలో చందమామలా ఉంది. ఎంతోమంది యాసిడ్ బాధితులు తమ తప్పు లేకున్నా నాలుగు గోడల మధ్యే బంధీ అయిపోతూ జీవితాన్ని జైలుగా మార్చుకుంటున్నారు. అలాంటి వారికి కనువిప్పే ఈ కథ. కథలోకి మనల్ని తీసుకెళ్లేముందు ఆసక్తికరంగా రాసిన బ్యాచిలర్ ఇంటి కష్టాలు ఎప్పటి నుంచో ఉన్న సమస్యే అయినా రచయిత్రి చెప్పిన తీరు బాగుంది. 'మజిలీ','మేలుకొలుపు', 'తప్పెవరిది' కథల్లో ఇంట్లో పిల్లలకు పెద్దల తోడు ఎంత అవసరమో సవివరంగా తెలియజేశారు. తల్లిదండ్రులు వారి వారసులతో సమయం గడపక పోవడం వల్ల ఎన్ని అనర్థాలు జరుగుతాయో, ఎటువంటి పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుందో ఈ కథలు చదివితే అర్థమవుతాయి. అంతేకాదు అలాంటి విషమ పరిస్థితుల్లో ఏం చేయాలో కూడా పాత్రల ద్వారా సూచించడం అభినందనీయం.

తండ్రి ఇచ్చిన హృద్యమైన తీర్పు

ఇలా ప్రతీ కథా ఓ ఆణిముత్యమే. వీటిల్లో నాకు చాలా నచ్చిన వజ్రాల్లాంటి కథలు మాత్రం 'తండ్రి తీర్పు', 'నాన్న కోసం ఓ లేఖ'. ఆస్తి కోసం వెంపర్లాడే సంతానానికి తండ్రి ఎలాంటి తీర్పు ఇచ్చాడో అని తెలిపిన కథ ఎంతోమందికి గడ్డి పెట్టబోతోందని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఇక 'నాన్న లేఖ' కథ నన్ను గతంలోకి తీసుకెళ్లింది. నాన్న నాకు రాసిన లేఖలు, నేను నాన్నకు రాసిన ఉత్తరాలు కళ్లల్లో నీళ్లు తెప్పించాయి. ఈ కథలు ఆజన్మాంతం చదివిన వారి మదిలో చిరస్థాయిగా మిగిలిపోతాయన్నది అక్షర సత్యం. జ్యోతి మువ్వల ఇలాంటి ఎన్నో మంచి మంచి కథలను కవితలను రాస్తూ సాహితీ వనంలో ఒక మహా వృక్షంగా ఎదగాలని అభిలషిస్తున్నాను. అభినందనలు.

## ఆరనిదీ తీరొక్క పూలతడి

బతుకమ్మలో ఎన్ని రకాల పూవులు పేరుస్తామో అన్ని రకాల అనుభవాలు, ఆనందాలు ఆడవాళ్లకి. మారింది సమాజం, మారింది పరిస్థితులు అని లెక్కలు, కాగితాలు సర్వేలు ఏమేమో చెప్తారు కానీ చుట్టూ చూస్తే పరిస్థితి ఎప్పటిలాగానే ఉంది. అందుకే నేమో తెలంగాణలో బతుకమ్మ తల్లి వెలిసినట్టుగా గట్టిగా అనిపిస్తుంది నాకు. ఒక నలభై, యాభై ఏండ్ల కిందటి వరకు బతుకమ్మ పండుగకు తల్లిగారింటికి పోని ఆడవాళ్లు ఉండరు. పెళ్లిదాకా ఎటూ ఉంటారు. పెండ్లి తర్వాత నుంచి మొదలుపెడితే పిల్లలకు పది పన్నెండేండ్లు వచ్చేవరకన్న తల్లిగారింటికే పోవడం, సంతోషంగా పుట్టింట్లో దోస్తులతో ముచ్చట్లు, పిల్లలకి తినిపించడాలు, జడలు వేయడాలు, స్నానాలు, కొత్త బట్టలు%ఁ% వీలుంటే కొనడాలు లేకుంటే అత్తగారింట్లో కొన్న వాటిని అందరికీ ఎంతో ఆనందంతో చూపడం.. అబ్బో ఒక్క పని కాదు. పిల్లల చదువు కొంచెం పెరుగుతున్న కొద్దీ ఆమె తన ఇల్లు, పిల్లల చదువులు మొదలైన వాటితో ఊపిరి తీయలేనంత బిజీ అయిపోతుంది. ఇంకా అనేక సాదకబాధకాలు కూడా తోడవుతయి. తల్లిగారింటికి వెళ్లడం తగ్గిపోతుంది. బతుకమ్మ తల్లిగారింట్లో ఐతే ఒకరకంగా అత్త గారింట్లో ఐతే ఇంకోరకంగా తప్పక ఉంటుంది అమ్మాయిలకి. ఎట్లా అంటారా? అత్తింటిలో ఎంత లేదన్న కొంచెం మనసు, ఒళ్ళు దగ్గరపెట్టుకొని చేసుడు, అమ్మ దగ్గర కొంచెం అటు ఇటు అయినా నడుస్తుంది. అమ్మ సర్దుకుపోతది. పైగా కొంచెం దోస్తులదగ్గరికి ఇంకా ఆ ఊళ్ళోనే చుట్టాలు ఉంటే పోయిరావడానికి అమ్మనే చొరవ తీసుకొని పో బిడ్డ పన్లు నేను చేసుకుంటా.. పిల్లల్ని కూడా చూసుకుంటా అంటది. బతుకమ్మ సాంప్రదాయం ప్రకారం కొందరు ఇప్పటికీ బొడ్డెమ్మ నుంచి బతుకమ్మలు మొత్తం జరుపుకునే వాళ్ళున్నారు. బతుకువేటలో తీరిక లేక కేవలం మొదటిది, చివరిది చేస్తున్నారు. సద్దుల బతుకమ్మ తోనే సరిపెట్టేవాళ్లున్నారు. సద్దుల బతుకమ్మ రోజు మాత్రం పల్లె పట్నం అని కాక తెలంగాణా అంతటా



తర్వాత దగ్గరలో ఉన్న గుడి లేదా కూడలి లాంటి చోట చీకటి పడేదాక ఆడతారు. అక్కడి నుంచి అందరూ పల్లెల్లో చక్కగా చెరువు లేదా కుంటలు లేదా కాలువల దగ్గరికి పోవడం అక్కడ ఎంపలీ చెట్టు కొమ్మలు బతుకమ్మల మధ్య పెట్టి ఒక రెండు చుట్లు తిరిగి అందరూ ఒకరికొకరు పసుపు కుంకుమలు పెట్టుకొంటరు. తర్వాత పోయిరావమ్మ మల్లొచ్చే ఏడుకు మళ్ళీ రావమ్మా అని నీళ్లల్లో ఆడిస్తూ మెల్లగా వదిలిపెడతారు. సద్దుల బతుకమ్మ రోజు చేసే చింతపండు పులుసు చద్ది ఒక ప్రత్యేక రుచి అని చెప్పాలి. అదే కాకుండా ఇంకో నాలుగు రకాల చద్దులు, తియ్యటి గరిజెలు, శనగపప్పు బరకగా పట్టిన పిండితో చేసే వడలు అన్నీ బతుకమ్మ నిమజ్జనం చేసిన దగ్గరే ఒకరికొకరు సంతోషంగా పంచుకుని కలిసిమెలిసి తింటరు. ఎంతో సంబురాన్ని నింపుకొని మెల్లగా ముచ్చట్లతో ఇంటికి చేరుకుంటరు. బతుకమ్మ పండగ నిజంగా ఒక సంవత్సరానికి సరిపడా ఉత్సాహాన్ని ఇస్తుందని నా నమ్మకం. నాకు ఇప్పటికీ అదే అనుభూతి. బతుకమ్మ పండుగ సందర్భంగా ఇప్పటికీ తల్లిగారి ఇంటికి పోయే అవకాశమున్న ప్రతివాళ్లు తప్పక వెళ్లాలి. పల్లె అమాయకత్వం మారినా ఆ ప్రేమలు, బంధాలు, ఆప్యాయతలు ఇసుమంత కూడా చెక్కుచెదరలేదు ఇప్పటికీ. ఇండ్లల్లో సౌకర్యాలు కొత్తగా ఎన్నో వచ్చినా కూడా పల్లె సౌకుమార్యం అట్లనే పదిలంగా ఉంది. ఒకరికొకరు సహాయపడే తత్వం ఇంకా తడిగానే ఉంది.

## పేదల పెన్నిధి ఆర్.డి.టి. సంస్థ ను కాపాడండి-

### అసెంబ్లీలో వినతి చేసిన శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ.



శింగనమల నియోజకవర్గం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** తెలుగు రాష్ట్రాలలో పేదలకు విద్యను, వైద్యాన్ని అందిస్తూ,పేదలకు వరమైన ఆర్.డి.టి. సంస్థ కాపాడాలని అసెంబ్లీలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలలో నిస్వార్థంగా సేవలు అందిస్తూ, పేదల బ్రతుకులలో ఆర్డీటీ సంస్థ వెలుగులు నింపిందన్నారు. కీ.శే.ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ స్పెయిన్ దేశంలో పుట్టి, కేవలం పేదలకు విద్య, వైద్యం సేవలు అందించే ధ్యేయంగా భారత దేశంలో అడుగుపెట్టారు. నిత్యం కరువు కాటకాలతో నెలకొన్న పరిస్థితుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాలో 1969 లో ఆర్.డి.టి. సంస్థను స్థాపించారు. బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ వర్గాలకు అండగా నిలబడి సేవలు అందించారు. నిరుపేదల అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యంగా శింగనమల నియోజకవర్గంలో విద్య, వైద్యం అందించారు. గృహ నిర్మాణం చేపట్టారు. మహిళా సాధికారత కొరకు కృషి చేశారు. నిరుపేదల భూముల యందు భూగర్భ జలాలు పెంపొందేందుకు వాటర్షెడ్ పథకాలు ఏర్పాటు చేశారు. క్రీడా సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కులమత వర్గాలకు అతీతంగా అభివృద్ధి ధ్యేయంగా ఆర్డిటి సంస్థ పనిచేసింది. బుక్కరాయసముద్రం లో 300 మంది బధిరులకు పాఠశాల ఏర్పాటు చేశారు. విద్యార్థులలో స్కిల్ నైపుణ్యత కొరకు అనేక కార్యక్రమాలు చేపట్టినారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో బత్తలపల్లి, కళ్యాణదుర్గం, కనేకల్ లలో 600 పడకల ఆసుపత్రులను ఆర్డిటి సంస్థ నిర్మించి లక్షల సంఖ్యలో ప్రజలకు వైద్య సేవలు అందినాయి. ముఖ్యంగా 2020 సంవత్సరంలో కోవిడ్ సందర్భంగా ఆర్డిటి సంస్థ మార్గదర్శక నిలిచింది. ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యువల్ అనుమతులు జరగకపోవడంతో ఆర్డిటి సంస్థ అందిస్తున్న సేవలు నిలబడిపోయి ఉమ్మడి అనంతరం జిల్లా ప్రజలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు చాలా నష్టం వాటిల్లుతుందని బాధను వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యూవల్ అనుమతులను ఇప్పించి, ఆర్.డి.టి. సంస్థ కాపాడాలని సభ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వినతి చేశారు.

## స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్

## కొరకు ముందస్తు సంసిద్ధత కావాలి.

### బి ఎల్ ఎ లను నియమించండి .

### జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ ౹–



పుట్టపర్తి, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:**ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం లో భగంగా అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ గారు అన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు ఎన్నికల అధికారులతో కలిసి జిల్లాలో అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సమావేశం నిర్వహించారు. (ఇంతకు మునుపు 2002 వ సంవత్సరంలో జరగినది.) ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎ. శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నందు ఎన్నికల ప్రక్రియ సజావుగా జరగడం గురించి అన్ని రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు మరియు సూచనలు తెలుపవలసినదిగా కోరారు. ఈ నేపథ్యం లో రాజకీయ పార్టీలు ప్రతినిధులు తప్పులు లేని ఓటరు జాబితా తయారీ, పోలింగ్ శాతం పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలు, 18-19 వయసుగల యువత ఓటు నమోదు వంటి అంశాలపై తమ సూచనలు, సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు, రాజకీయ పార్టీ ప్రతినిధులు తమ పార్టీలకు చెందిన బూత్ స్థాయి ఏజెంట్లను నియమించి వాటి జాబితాలను వెంటనే సంబంధిత నియోజకవర్గ ఎన్నికల అధికారికి సమర్పించ వలసినదిగా ఆదేశించియున్నారు. సుమారు



23సంవత్సరముల తరువాత ఎన్నికల సంఘం వారు తిరిగి ఇప్పుడు నిర్వహించ తలపెట్టినరు దానికి సంబంధించి ముందస్తు కార్యక్రమాలు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని సూచించినారు. ఈ కార్యక్రమం నందు %దీూా%లు ఇంటింటికీ తిరిగి కొత్త వోటర్ల జాబితాను తయారు చేస్తారని అన్నారు. ఈ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (%ూ×=%) కార్యక్రమం చాలా పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సంఘం వారి ఆదేశములు ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జీ డీఆర్వో సూర్యనారాయణ రెడ్డి, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ ఎమ్మార్వో జాకీర్ హుస్సేన్, టిడిపి పార్టీ ప్రతినిధులు ఎస్. ఆదినారాయణ, బిజెపి ఎన్. కళ్యాణ్ కుమార్, కాంగ్రెస్ కె. లక్ష్మీ నారయణ, సీపీఐ (ఎం) గంగాద్రి , వైఎస్సార్ సి పి రవి నాయక్, జనసేన అబ్దుల్లా మరియు జి. సతీష్ కుమార్, ఇతర ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు

## వంటి వారే అసెంబ్లీకి హాజరు కాలేదు

### వారిపై పడని అనర్హత వేటు....

### మా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి పై ఎలా వేటు పడుతుంది..

### వైఎస్ఆర్సిపి మహిళా రాష్ట్ర అధికార ప్రతినిధి ఏకుల రాజేశ్వర్ రెడ్డి



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** గతంలో ఎన్టీఆర్ చంద్రబాబు వంటి వారే అసెంబ్లీ హాజరు కాలేదు వారిపై పడిన అనర్హత వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పై ఎలా పడుతుందని వైఎస్ఆర్సిపి మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏకుల రాజేశ్వర్ రెడ్డి మండిపడ్డారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ ఈసారి అసెంబ్లీ సమావేశాలకు జగన్ ను రప్పించేందుకు స్పీకర్ అయ్యన్నపాత్రుడు సహా ప్రభుత్వ పెద్దలు తీవ్ర ప్రయత్నాలే చేశారు. ఓ దశలో జగన్ అసెంబ్లీకి రాకపోతే ఆయనపై అనర్హత వేటు వేస్తామని, దీంతో పులివెందులకు ఉపఎన్నిక వస్తుందంటూ బెదిరింపులకు దిగడం సమంజసం అన్నారు. అయినా ఆయన మాత్రం ససేమిరా అంటూ ఉండిపోయారు. ఈ నేపథ్యంలో అసలు జగన్ అసెంబ్లీకి రాకపోతే ఆయనపై ఏ నిబంధన కింద అనర్హత వేటు వేస్తారన్న ప్రశ్నించారు. గతంలో ఎన్టీఆర్, చంద్రబాబు వంటి వారే అసెంబ్లీకి రాకుండా బహిష్కరించారని, వారిపై పడని అనర్హత వేటు మా అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి పై ఎలా పడుతుందంటూ ఆమె ధ్వజమెత్తారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ మాజీ స్పీకర్, టీడీపీ నేత యనమల రామకృష్ణుడు ఇవాళ స్పందించారు. జగన్ పై అసెంబ్లీకి రానందుకు అనర్హత వేటు ఎలా పడుతుందో రూల్ అని చెప్పడం సరికాదన్నారు. జగన్ వరుసగా అసెంబ్లీకి రాకుండా ఉండిపోవడంపై మాట్లాడడం సరికాదు అన్నారు.

## జీవనోపాధికై స్థలం మంజూరు చేయాలని కలెక్టర్ కు వినతి



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** ఆర్థికపరంగా నిరుపేద వాడనైన తనకు జీవనోపాధి కోసం అర్ధ ఎకరా స్థలం మంజూరు చేయాలని చింతకొమ్మదిన్నె మండలం భగత్ సింగ్ నగర్ కు షేక్ నూర్ అహ్మద్ సోమవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తాను జీవనోపాధి కోసం ఎముకలు, తోలు ఎండబెట్టి విక్రయించే వ్యాపారం చేయాలని సంకల్పించినట్లు తెలిపారు. ఎముకలు, తోలు ఎండబెట్టే ఈ పని జనావాస ప్రాంతములో చేయుట సాధ్యం కాదన్నారు. ఎందుకంటే దీని వలన దుర్వాసన వచ్చే అవకాశముందని చెప్పారు. కనుక ఇది పట్టణానికి బయట జరగవలసిన అవసరం ఉందన్నారు. తాను ఎంపిక చేసిన స్థలం పట్టణానికి అనగా కొలుములపల్లె గ్రామ పొలములోని డంపింగ్ యార్డు సమీపంలో ఉందన్నారు. ఈ కారణంగా ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగదని తెలిపారు. తన పేరుతో ఇప్పటివరకు ప్రభుత్వము నుండి ఎటువంటి స్థలం కేటాయించబడలేదన్నారు.తాను నిరుపేదవాడను, నిజమైన అర్హుడను సదరు విషయమై తమరు విచారించగలరని విన్నవిస్తున్నాను. చింతకొమ్మదిన్నె మండలంలోని కొలుములపల్లె గ్రామానికి సంబంధించిన సర్వే నెంబర్ 756లో విస్తీర్ణం య. 339.02 సెంట్లు భూమి ఉందన్నారు. ఇందులో తమరు నాకు నిర్ధారించిన చోట అర్ధ ఎకర స్థలాన్ని కేటాయించ వలసిందిగా తమరిని కోరుతున్నానని తెలిపారు. ఈ స్థలం మంజూరు చేసిన యెడల నా కుటుంబముతో పాటుగా 10 మందికి జీవనోపాధి కల్పించుటకు వీలు పడుతుందన్నారు.

## ప్రతి జిల్లాలో లక్ష కోట్ల సేకరణకు కాంగ్రెస్

### కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదరఖాన్



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు లక్ష ఓట్ల సేకరణ అన్ని జిల్లాల్లో అన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ ఉద్యమిస్తున్నట్లు రాహుల్ గాంధీ ఆశయాల మేరకు ఉద్యమ రీతిలో చేపట్టాలని మైనారిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ భారతదేశంలో ఓట్ల దొంగలు పడ్డారని ఆరోపించారు ఇటీవల లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కర్ణాటక రాష్ట్రంలోఅలంద నియోజకవర్గంలో నిజమైన ఓట్లను ఎలా తొలగించారని దుయ్యబట్టారు ఓట్ల దొంగతనం ప్రక్రియను వివరించారు ప్రజాస్వామ్యాన్ని భారతీయ జనతా పార్టీ తుడిచిపెట్టిందని ఆరోపించారు కాంగ్రెస్ వేణు అంతా ఏకమై బిజెపి కూటమి ప్రభుత్వాలు చేస్తున్న దుశ్చర్యలను అడ్డుకోవాలని అంబేద్కర్ ఆశయాలకు తూట్లు పొడుస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు.కాంగ్రెస్ పార్టీ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఖాదర్ ఖాన్ వివరించారు.

## రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్

## బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలి...

### ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శ తొండంనాటి ప్రశాంత్




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ కళాశాలల బంద్ కు మద్దతిస్తూ రెవల్యూషనరీ స్టూడెంట్స్ యూనియన్ - ఆర్ ఎస్ యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తిరుపతి నగరంలోని స్థానిక అంబేద్కర్ నగర్ లో ఆర్ ఎస్ యు ఆధ్వర్యంలో సోమవారం నాడు 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని నినాదాలు చేస్తూ నిరసన చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా ఆర్ ఎస్ యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తొండం నాటి ప్రశాంత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా 6400 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఉన్నాయని ఇప్పటికే విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలంటే కళాశాలలో సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని, అడిగితే ఫీజు కట్టాల్సిందే అని విద్యార్థుల పైన ఒత్తిడి తీసుకురావడం జరుగుతుందని ఆ ఒత్తిడి భరించలేని విద్యార్థులు సర్టిఫికెట్స్ వదిలేసి ఉపాధి పనికి. కూలి పనికి .పోయే పరిస్థితి కళ్లగట్టెట్టు రాష్ట్రంలో జరుగుతా ఉందని దీనిపైన వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, విద్యాశాఖ మంత్రి లోకేష్ వెంటనే స్పందించి విద్యా రంగం లో కీలకమైన సమస్య ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే రిలీజ్ చేసే ప్రయత్నం చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో ఫీజు రియంబర్స్మెంట్ పై చర్చించి అధికారికంగా రిలీజ్ చేస్తామని ప్రత్యేక ప్రకటన చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని కలెక్టర్ కార్యాలయం ఎదుట ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ధర్నాలు నిర్వహిస్తామని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఎస్ యు ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, జిల్లా కమిటీ సభ్యుడు కళ్యాణ్, శ్యామ్, యశ్వంత్, రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## సొంత పార్టీ నేతలపై దాడులు చేయడం,

## కేసులు పెట్టడం మంచి సంస్కృతి కాదు...

### కమలాపురం ఇంచార్జ్ నరసింహారెడ్డి




కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** స్వంత పార్టీ నేతలపై దాడులు చెయ్యడం, కేసులు పెట్టే సంస్కృతి మంచిది కాదని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహ రెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే మాధవి రెడ్డి పై అసంతృప్తితో ఉన్న టీడీపీ శ్రేణులు కమలాపురంలో పుత్తా నరసింహ రెడ్డిని కలిసి కష్టనష్టాలు, పడుతున్న ఇబ్బందులను వివరించారు. అసమ్మతి వర్గ నేతల సమస్యలను విని వాటి పరిష్కరం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. జరుగుతున్న పరిణామాలు, పరిస్థితులు జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, సీఎం చంద్రబాబు, మంత్రి నారాలోకేష్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఒక నియోజకవర్గంలొ మరొక నియోజకవర్గ నేతలు జోక్యం చేసుకోకూడదని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. దానికి కట్టుబడి ఉన్నామని అలాగని పార్టీకి నష్టం జరుగుతుంటే చూస్తూ ఊరుకునేది లేదన్నారు. అయితే పరిస్థితి చక్కదిద్దుకోమని జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసుల రెడ్డికి సూచిస్తామని చెప్పుకొచ్చారు. పార్టీ కోసం కష్టపడ్డ వాళ్లకు న్యాయం చేయాల్సిన బాధ్యత పెద్దలపై ఉంది, కష్టకాలంలో పని చేసినా గుర్తింపు లేదని పార్టీ వీడే ప్రమాదం ఉన్నందున కట్టడి చేసే బాధ్యత పార్టీ పెద్దగా నాపై ఉందన్నారు.

## శకుని లాంటి వ్యక్తులు టిడిపి పార్టీకి నాశనం...

### టిడిపిలో అసంతృప్తి

### టిడిపి నాయకులు పాతకడప కృష్ణారెడ్డి





కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** శకుని లాంటి వ్యక్తులు పార్టీ నాశనం చేస్తుంటే రక్షించుకోవడం కోసమే పెద్దాయన పుత్తా నర్సింహా రెడిని కలిస్తున్నట్లు పాత కడప టీడీపీ నేత కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి అసమ్మతి నేతలు బిగ్ షాక్ ఇచ్చారు. భారీ స్థాయిలో వ్యతిరేకత వ్యక్తం కావడం, అసంతృపి తారస్థాయికి చేరిన నేపథ్యంలో పుత్తాను కలిసేందుకు దేవుని కడప నుంచి వాహనాల్లో బయలుదేరారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జిల్లా టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసులరెడ్డి కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి ఎమ్మెల్యే మాధవి రెడ్డి కి మంచి బుద్ధి ప్రసాదించాలని పూజలు చేశారు. ఆది నుంచి టీడీపీ జెండా మోసిన కార్యకర్తలకు ఎమ్మెల్యే తీవ్ర అన్యాయం చేస్తుందని మండిపడ్డారు. ఇటీవల పార్టీలొ చేరిన వారికి ప్రాధాన్యత ఇస్తూ సీనియర్లను తొక్కేస్తుందంటూ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీని రక్షించుకోవడం కోసమే పెద్దాయన పుత్తాను ఆశ్రయిస్తున్నట్లు వెల్లడించారు. మహిళంటే ఎమ్మెల్యే మాధవి రెడ్డికి గౌరవం లేదన్నారు. పార్టీని నాశనం చేస్తుంటే చూస్తూ ఊరుకోలేకే ఈ నిర్ణయం తీసుకున్నామంటున్న అసమ్మతి నేతలు చెప్పుకొచ్చారు. శకుని లాంటి వాళ్ళను పార్టీలో చేర్చుకోవడంవల్ల పార్టీ పరిస్థితి మరింత దిగజారిపోయే ప్రమాదం ఉందన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప కార్పొరేషన్ కైవసం చేసుకోవాలంటే పుత్తా ఫ్యామిలీ సహకారం అవసరమని తెలిపారు. అందుకే కమలాపురం సీనియర్ నేత పుత్తా నరసింహారెడ్డిని కలస్తున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు రెడ్డి పార్టీని నాశనం చేయాలని కంకణం కట్టుకున్నట్లు వివరించారు.. ఇందుకు వైసీపీ నేతలతో ఒప్పందం చేసుకున్నట్లు ఆరోపించారు. ఈ కార్యక్రమంలో టిడిపి అధికార ప్రతినిధి చెన్నంశెట్టి మురళి, టిడిపి నగర ఉపాధ్యక్షులు కొండ సుబ్బయ్య, టిడిపి నాయకులు శివరాం, జయ శేఖర్, జనార్దన్ రెడ్డి, టిడిపి మహిళా నాయకురాలు సువర్ణ లత, చిప్పగిరి మీనాక్షి, సుబ్బలక్ష్మి, దేవి, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలల బంద్ విజయవంతం

### పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి

### డిగ్రీ అడ్మిషన్ల అకాడమీక్ షెడ్యూల్ విడుదల చేయాలి

### ఏ ఐ ఎస్ యు రాష్ట్ర అధ్యక్షులు జగదీష్




కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యాసంస్థల బందుకు అఖిల భారత విద్యార్థి సంఘం( ఏ ఐ ఎస్ యు) ఆధ్వర్యంలో బంద్ విజయవంతం పట్టణంలోని ప్రైవేట్ డిగ్రీ కళాశాల బంద్ విజయవంతం చేశారని వారు తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై నాలుగు నెలల పూర్తి కావస్తావన్న డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్స్ అకాడమిక్ షెడ్యూల్ విడుదల చేయక పోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ, డిగ్రీ ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు గత 6 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన విద్యార్థుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ ఎంబీఏ ఎంసీఏ బి ఇ డి లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ సమావేశాలలో చర్చించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.లేక కపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మేరి సుశీల దేవి మృతి

### ప్రస్తుత బిషప్ దంపతుల నివాళి

### కడప సెంట్రల్ చర్చ్లో ఘన వీడ్కోలు

### పాస్టర్లు, సంఘ సభ్యుల శ్రద్ధాంజలి



కడప **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** కీర్తిశేషులు మాజీ బిషప్ ఏసు వరప్రసాద్ బాబు సతీమణి మేరీ సుశీల దేవి అకాల మృతి చెందడం క్రైస్తవ సంఘంలో తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది, వారు ఎన్నో సంవత్సరాలపాటు సేవలందించి రిటైర్మెంట్కి వెళ్లినప్పటికీ సంఘానికి మార్గదర్శకులుగా నిలిచారు, వారి భౌతికకాయానికి కడప సెంట్రల్ చర్చ్ ప్రాంగణంలో ఘన నివాళులు అర్పించబడిన కార్యక్రమంలో ప్రస్తుత బిషప్ పి ఐజాక్ వరప్రసాద్ ఆయన సతీమణి భారతి పాల్గొన్నారు, వారు మాజీ బిషప్ దంపతుల సేవలను స్మరిస్తూ, వారి కుటుంబానికి సానుభూతిని తెలిపారు, ఈ కార్యక్రమంలో రాయలసీమకు చెందిన పలు మండలాల నుండి వచ్చిన పాస్టర్లు, రిటైర్డ్ పాస్టర్లు, సంఘ సభ్యులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొని కన్నీటి నివాళులు అర్పించారు..

## డిగ్రీ అడ్మిషన్ల అకాడమీక్ షెడ్యూల్ విడుదల చేయాలి.

### పెండింగ్ లో వున్నా ఫీజ్ రియాంబర్స్ మెంట్ విడుదల చేయాలి.

### డిగ్రీ కళాశాలల బందుకు పిఎస్యు సంపూర్ణ మద్దతు.

### పి ఎస్ యు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు




కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిగ్రీ కళాశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్యాసంస్థల బందుకు ప్రగతిల విద్యార్థి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ తరపున సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర కార్యదర్శి సుబ్బరాయుడు తెలిపారు.కడప నగరంలోని వారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థలు ప్రారంభమై నాలుగు నెలల పూర్తి కావస్తావన్న డిగ్రీ విద్యార్థులకు అడ్మిషన్స్ అకాడమిక్ షెడ్యూల్ విడుదల చేయక పోవడం దారుణం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరిని నిరసిస్తూ, డిగ్రీ ఇంజనీరింగ్ ఇతర ఉన్నత విద్యా సంస్థలలో చదువుతున్న విద్యార్థులకు గత 6 సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న 6400 కోట్లకు పైగా స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన విద్యార్థుల సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదని అన్నారు. అలాగే జీవో నెంబర్ 77 రద్దు చేసి పీజీ ఎంబీఏ ఎంసీఏ బి ఇ డి లాంటి కోర్సులు చదువుతున్న విద్యార్థులు కూడా స్కాలర్షిప్ ఇవ్వాలని కోరారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అసెంబ్లీ సమావేశాలలో చర్చించి విద్యార్థులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.లేక కపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గోపి సురేష్ అయ్యన్న పాల్గొన్నారు.


## పుల్లప్ప బాబులిడీఎస్సీలో రెండు ఉద్యోగాలకు ఎంపిక



సింహాద్రిపురం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** కడప జిల్లా సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం ఎస్సీ కాలనీకి చెందిన పుల్లప్ప బాబు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్వహించిన డీఎస్సీలో అత్యంత ప్రతిభను కనబరిచి సోషల్ స్కూల్ అసిస్టెంట్ జిల్లా 34 ర్యాంకు (ఎస్సీ కాస్ట్ లో మొదటి ర్యాంకు) టీజీటీ సోషల్ జోన్ లో 96వ ర్యాంకు (ఎస్సీ కాస్ట్ లో 5వ ర్యాంకు) రెండు ఉద్యోగాలకు అర్హత సాధించారు. సామాజికంగా వెనుకబడిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి చదువు పట్ల ఎంతో క్రమశిక్షణలో ఎదిగి, యోగి ఏమన్న విశ్వవిద్యాలయం కడప నందు పీజీలో పట్టా పొందారు. కడప జిల్లా పరిసరాలలో వివిధ డిగ్రీ మరియు జూనియర్ కాలేజీలలో సోషల్ బోధకుడిగా పనిచేస్తూ ఒక ఆదర్శవంతమైన అధ్యాపకుడిగా పేరు పొందారు. ఉన్నత విద్యావంతుడైన పుల్లప్ప బాబు రెండు పోస్టులకి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు మరియు అన్నదమ్ములు సహోదరులు కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. తన భార్య స్వప్న తను ప్రిపరేషన్ లో ఉన్నప్పుడు చదువుకు ఎంతో ప్రోత్సాహం అందించిందని అన్నారు. అలాగే ఇతను తల్లిదండ్రులు కలలను సహకారం చేసిన వారికి జన్మనిచ్చినందుకు జీవితాంతం రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అధ్యాపకులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## దసరా ఉత్సవాల సందర్భంగా అంకాలమ్మ తల్లి

## దేవస్థానం లో వైయస్ మనోహర్ రెడ్డి ప్రత్యేక పూజలు



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** పులివెందుల లో వెలసిన అంకాలమ్మ తల్లి దేవస్థానం లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అర్చకులు మొదటి రోజు అమ్మవారికి కంకణ పూజ చేశారు ఈ సందర్భంగా మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్ , పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి , వైసిపి నాయకులు చంద్రమౌళి, దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు

## దొమ్మర కులస్తులను బలిజ కులంలో చేర్చడం సరికాదు - ఆర్డీఓకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘ నాయకులు వినతి





పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** దొమ్మర కులస్తులను గిరి బలజలుగా మార్చి బలిజ కులంలో చేర్చడం సరికాదని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి బలిజ సంఘం నాయకులు, పెద్దలతో కలిసి ఆయన ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం దేవర కమిటీ, బలిజ సంఘం సీనియర్ నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలని, దొమ్మర కులస్తులను పేరు మార్చి గిరి బలిజలుగా గుర్తిస్తున్నట్లు జీఓను ఇవ్వడంతో బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. ఇలాంటి దుర్మార్గమైన చర్య హేయమైందన్నారు. వెంటనే జీవో నెంబర్1793ను బలిజ కులస్తులందరూ వ్యతిరేకిస్తున్నారని. వెంటనే జీఓను రద్దు చేయకపోతే బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు. నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు. మాజీ అధ్యక్షుడు సోషాల వీరా, నాయకులు కడియాల లక్ష్మీనారాయణ,. కొంగనపల్లె మురళి, తోటంశెట్టి హరి, సుబ్బరాయుడు, సర్వేశ్వరుడు, సాగర్ బాబు. శ్రీపతి చక్రవర్తి, హరీష్, రామ్మోహన్, అంబకపల్లె బాబు, తదితరులు పాల్గొన్నారు.



## వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ తోపులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి భేటీ

పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కనబడటంతో, పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి గారు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇద్దరూ పరస్పరం పలకరించుకుని, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై సౌజన్యంగా చర్చించుకున్నారు.

## సీఐ సీతారామరెడ్డి చొరవతో ప్రత్యేక బస్సులు ఏర్పాటు

### దినేష్ కుమార్ కడప అధ్యక్షుడు

### (ఏ ఐఎస్ఏ)



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** పులివెందుల నుంచి కోమన్నూతల వెళ్లే బస్సు పరిమితి 45 సీట్ల ఉండగా విద్యార్థులు ప్రయాణిస్తున్నది 160 మంది ప్రయాణించడం జరుగుతుందని అనుకోకుండా ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏమిటి అని మొద్దునిద్రలో ఆర్టీసి అధికారులు ఉన్నారని ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు దినేష్ కుమార్ డిమాండ్ చేశారు. వాటిలో భాగంగా నియోజకవర్గం విద్యార్థుల సమస్యలు తెలుసుకోవడం జరిగింది.కడప జిల్లా నాయకుడు ఈ సమస్య పైన విద్యార్థి సంఘాలుగా పులివెందుల సి ఐ సీతారామ్ రెడ్డి కి తెలియచేయడం జరిగింది. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి ఈ సమస్య పైన ఆయన డిపో మేనేజర్ కి చరవాణి ద్వారా విద్యార్థులు కొమ్మన్నోతల నుండి పులివెందులకు ఉదయము సాయంకాలము పడుతున్న ఇబ్బందుల గురించి మరియు ప్రస్తుతము శ్రీ శక్తి పథకం ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పథకం ద్వారా మహిళలు పెద్ద ఎత్తున ప్రయాణిస్తున్న సందర్భంగా పురుషులు విద్యార్థులు టాప్ పైకి ఎక్కి కూర్చోవడం జరుగుతుందని, ఈ రద్దీకి తగిన బస్సు సౌకర్యం లేదని, గతంలో ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లల కోసం ప్రత్యేక బస్సులు ఉండేవి. ఇప్పుడు ఆ బస్సు సౌకర్యం కూడా లేదు. ఆ బస్సు సౌకర్యం రద్దు చేసారు. ఆ రద్దీకి అనుగుణంగా రద్దు చేసిన బస్సులను పున రుద్ధరించాలని పులివెందుల ఆర్టీసీ అధికారులను ఈ రూటు గ్రామ ప్రజలు కోరుతున్నట్లు డిపో మేనేజర్ కి తెలిపారు అనంతరం డిపో మేనేజర్ సానుకూలంగా స్పందించి విద్యార్థులకు ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా బస్సు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ లో భాగంగాఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం.

### జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్



పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్ అన్నారు. పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల లో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరం నందు ఐ ఈ సి గోడ పత్రాలను డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్, సూపర్ వైజర్ సతీష్,సీడీఎస్ మేనేజర్ వలి,స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నందు అన్ని రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు మరియు హెచ్ ఐ వి, క్షయ, టీబీ లాంటి అంటు రోగాల పై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు అనంతరం అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఖాజా మొయిద్దీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం సుబ్బారెడ్డి, టీబీ, ఐసీటీసీ కౌన్సిలర్ లు భాగ్యలక్ష్మి, వెంకటసుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్,ఏఎన్ ఎం లు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భువనపల్లి ఆయల రెడ్డి పాపులమ్మ, రాజగోపాల్ రెడ్డి , జయకుమారి దంపతులు .శ్రీ వారికి పట్టు వస్త్రాల సమర్పించారు



సింహాద్రిపురం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** సింహాద్రి పురం శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి ఆలయం లో సోమ వారం శరన్న వ రాత్రి దశరా బ్రహ్మోత్యవా లు వేకువ జామునే పూజాది కార్యక్రమం లతో ప్రారంభమయ్యాయి.సోమవారం మొదటి రోజు కార్యక్రమంలో భాగంగా ఉభయధారులుగా భువనపల్లి ఆయల రెడ్డి పాపులమ్మ, రాజగోపాల్ రెడ్డి , జయ కుమారి దంపతులు .శ్రీ వారికి వారు పట్టు వస్త్రాలను సన్నాయి మేళా వాయిద్యాలతోసమర్పించారు.అనంతరం స్వామి వారికి అర్చకులు హరిప్రసాద్ శర్మ, పవన్ కుమార్ శర్మ లు పంచా మృత అభిషేకం ,అష్త్రోత్రర నామావళి , కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారు మొదటి రోజున మత్స్య అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు జయ రామిరెడ్డి, ఓబులరెడ్డి, ఉసేన్ పీరా , మహేశ్వర రెడ్డి లు మాట్లాడుతూ సాయింత్రం శ్రీ వారు గణపతి హెూమం, స్వామివారికి పల్లకి సేవ, భజనలు కోలాటం లతో సాగ నున్నది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరు అయి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామి వారి అనుగ్రహం పొందాలని వారు పిలుపునిచ్చారు.

# పీసీ- పిఎన్డిటి యాక్ట్ పైన అనగా

### ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలి

### ఆరోగ్య శాఖ వైద్య అధికారులు



పులివెందుల**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** పీసీ మరియు పిఎన్డిటి యాక్ట్ పైన మంగళవారం డాక్టర్ కాజా మౌనుద్దీన్ ఉపజిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి పులివెందుల డివిజన్ వారి ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రా ప్రేయట్ అథారిటీ / సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ మీటింగ్ ఉపజిల్లా వైద్యాధికారి ఆఫీసు నందు జరిగినది,ఈ కమిటీ నందు డాక్టర్ అనన్య (గైనకాలజిస్ట్) స్త్రీ వ్యాధి నిపుణురాలు మాట్లాడుతూ ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలని అలా లేని ఎడల సమాజంలోనూ రాష్ట్రంలోనూ దేశంలోనూ అసమతుల్యత ఏర్పడుతుందని గర్భవతులందరూ ఆడైనా మగైనా ఒకటేనని స్కాన్ సెంటర్లకు పోయినప్పుడు ఆడ మగ లింగ నిర్ధారణ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల పిసిపి డి టి యాక్ట్ ప్రకారము శిక్షార్హులని తెలిపారు. డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రతినెల పులివెందల డివిజన్లోని స్కాన్ సెంటర్లను తనిఖీ చేస్తూ డెకాయ్ ఆపరేషన్ ద్వారా అనుమానిత స్కాన్ సెంటర్లను పరిశీలిస్తున్నామని తెలిపారు మరియు ఆడపిల్లల యొక్క ఆవశ్యకత వారు సాధించిన విజయాల గురించి వివరించారు డాక్టర్ ఖాజా మోహినిద్దీన్ మాట్లాడుతూ పులివెందల డివిజన్ పరిధిలోని స్కానింగ్ కేంద్రాల వైద్యులకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నామని ఎప్పటికప్పుడు ఫామ్ ఎఫ్ లు ఆన్లైన్ చేసేలాగా చూస్తున్నామని తెలిపారు ఈ సమావేశంలో ఎన్జీవోస్ మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు పాల్గొన్నారు

## జీవో నెంబర్ 1793 నూ వెంటనే రద్దు పరచాలి

### శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘ నాయకులు తహసిల్దార్ కి వినతి



సింహాద్రిపురం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** పులివెందుల నియోజకవర్గ సింహాద్రిపురం మండలంలో శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం నాయకుల ఆధ్వర్యంలో సోమవారం సింహాద్రిపురం లోని మండల తహసిల్దార్ కె వెంకట సాయినాథ్ రెడ్డి కలిసి జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం అధ్యక్షుడు తుపాకుల రాఘవేంద్ర మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దొమ్మర కులస్తులను పేరు మార్చి "గిరి బలిజ" అని గుర్తిస్తున్నట్లు జీవోను ఇవ్వడం మా బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం దుర్మార్గపు చర్యగా ఉంది . సనాతన కుల వ్యవస్థలో మహెూన్నత చరిత్ర కలిగిన కులంలో ఇప్పటివరకు ఇతర కులస్తుల పేర్లు నమోదు చేయలేదు ఇప్పుడు దొమ్మర కులస్తులను " గిరి బలిజ" అని జోడించడం చాలా అన్యాయం. గిరి బలిజలో " బలిజ అనే పదాన్ని తొలగించి ఇచ్చిన



జీవో నెంబర్1793 నూ ఉప సంహరించుకోవాలని శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘం నాయకులు తాసిల్దార్ కి వినతి పత్రం అందజేసి జీవో నెంబర్1793 వెంటనే రద్దు చేయకపోతే బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక తమిళనాడు తెలంగాణ రాష్ట్రాలను కూడా పెద్ద ఎత్తున ర్యాలీలు నిరసనలు ధర్నాలు ఒక ఉద్యమం చేసే విధంగా కార్యచరణ రూపొందిస్తామని తెలియజేస్తున్నాము.. కూటమి ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచన చేసి మా ఆత్మగౌరవం దెబ్బతినేలా కాకుండా బలిజ కులస్తుల గౌరవం కాపాడతారని ఇచ్చిన జీవోను వెంటనే రద్దు పరుస్తారని శ్రీకృష్ణదేవరాయల బలిజ సంఘ నాయకులు అందరూ కూటమి ప్రభుత్వాన్ని కోరడమైనది..ఈ కార్యక్రమంలో డాక్టర్ గన్నమంతి సాయి, ఫిజియోథెరపీ, వైస్ ప్రెసిడెంట్ శంకర్, మరియు ఇండ్ల రామకృష్ణ, బలిజ సంగీలు తుపాకుల్ రమణ, తోట మధు,బాబ్జీ, చావిడి యశ్వంత్, దూలం శివ,రామలకుష్మ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లి గంగమ్మ ఆలయంలో దసరా వేడుకలు ప్రారంభం





పులివెందుల **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** బ్రాహ్మణపల్లి గ్రామంలో "మా లే గంగమ్మ ". దేవాలయంలో దసరా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమైనవి మొదటి రోజు సోమవారం అమ్మవారికి పంచామృత అభిషేకం ప్రత్యేక పూజల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు సోమవారం అమ్మవారిని శ్రీ బాల త్రిపురాంబ దేవిగా అలంకరించి పూజలు చేయడం జరిగింది. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటుచేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ఎంఎల్ఏ తీరుపై సభలో గళం విప్పిన ఎన్ ఈ ఆర్






రణస్థలం**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** వై ఎస్ ఆర్ సి పి నాయకులకు అండగా ఉంటూ తనపై తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్న ప్రక్క నియోజకవర్గం శాసన సభ్యులు తీరుపై ఆవేదన చెందుతూ జీరో అవర్ లో సభ దృష్టికి తీసుకువెళ్లిన ఎచ్చర్ల శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు (ఎన్ ఈ ఆర్). ఎసెంబ్లీ సమావేశాలు సందర్భంగా జీరో అవర్ లో ఎన్ ఈ ఆర్ మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా లో తన పై తప్పుడు ఆరోపణలతో కధనాలను ప్రసారం చేయిస్తూ.. వ్యక్తిత్వహాసనానికి పాల్పడేలా వైస్సార్సీపీ వాళ్ల కు అండగా నిలుస్తున్న కూటమి ఎమ్మెల్యే వ్యవహారాన్ని తన ఆవేదన రూపం లో జీరో అవర్ లో సభ దృష్టికి ఎచ్చెర్ల బిజెపి ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు(ఎన్ ఈ ఆర్) తీసుకువెళ్లారు. ఎచ్చర్ల నియోజక వర్గంలో గ్రావిల్ త్రవ్వకాలు విషయమై సభ దృష్టికి తీసుకువెళ్లగా ఈ విషయమై సంబంధిత శాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్తామని సభ తెలియజేయడంపై ఈ గ్రావిల్ త్రవ్వకాలు విషయమై వాస్తవాలు బయటకు వస్తాయని ఎన్ ఈ ఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించండి

### -కలెక్టర్ కు వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం నేతలు వినతి



కూడేరు ,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చర్యలు చేపట్టాలని వైయస్సార్ సిపి విద్యార్థి విభాగం నేతలు సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఆనంద్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు జల్లిపల్లి మంజునాథరెడ్డి మాట్లాడుతు వైయస్సార్సీపి ప్రభుత్వం నాడు నేడు పథకం ద్వారా పాఠశాలలను అభివృద్ధిపరిచి పిల్లలకు మంచినీటిని అందించేందుకు ట్యాంకులు ఏర్పాటు చేసిందన్నారు. కానీ ప్రస్తుతం ట్యాంకులను శుభ్రం చేయించకపోవడంతో అందులో పురుగులు వృద్ధి చెందాయి అన్నారు. భోజనం సమయంలో విద్యార్థులు పురుగుల పట్టిన నీటిని తాగాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంఘటన కూడేరు మండలం మరుట్ల రెండవ కాలనీలోని హైస్కూల్లో చోటుచేసుకుందన్నారు. ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించి పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేలా చూడాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు వెంకట్, నగర అధ్యక్షుడు కైలాస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రశాంత్ రెడ్డి, విద్యార్థి నాయకులు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తాను కలిసిన కడప సీనియర్ టిడిపి నాయకులు.





కమలాపురం **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** కమలాపురం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డిని కడప నియోజవర్గ టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, మురళి, కొండాసుబ్బయ్య, మహిళా నేతలు, యువకులు కలిశారు. అనంతరం వారు మాట్లాడుతూ కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి పార్టీ కోసం కష్టపడిన మమ్మల్ని పట్టించుకోవడం లేదంటూ వాపోయిన సీనియర్ టిడిపి నాయకులు, నాయకురాళ్లు అన్నారు. ప్రశ్నిస్తే కేసులు పెట్టి పోలీసులతో బెదిరింపులకు గురి చేస్తుందని అలాగే జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆగడాలకు తట్టుకోలేకపోతున్నాం.అంబేద్కర్ రాజ్యాంగం కడపలో నడవడం లేదు శ్రీనివాసరెడ్డి రాజ్యాంగం నడుస్తుందని ఎమ్మెల్యే గెలుపు కోసం పోరాటం చేస్తే గెలిచాక మమ్మల్ని వెలివేసింది..వైసీపీ కార్పోరేటర్లను పార్టీలో చేర్చుకొని వారికి పెద్దపీట వేస్తున్నారు.వారి కాళ్ల దగ్గర ఉన్న వారికే పార్టీ పదవులు, ఇన్‌ఛార్జులు, పనులు అని అన్నారు. ఇంత సీనియార్టీ ఉన్న మమ్మల్ని పట్టించుకోకపోవడం దుర్మార్గమన్నారు. మాలవేసుకొని జోళ పట్టుకొని అడుగుతున్నా మా సమస్యలని అధిష్టానం దృష్టికి తీసుకెళ్లండి అంటూ పుత్తాను సీనియర్ నాయకురాలు వేడుకున్నారు. అనంతరం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తాకు కడప సీనియర్ టిడిపి నాయకులు. వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా మిమ్మల్ని కోరుకుంటున్నాం అధిష్టానం దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలు పరిష్కరించండి అని వారన్నారు.సీఎం చంద్రబాబు నాయుడును లోకేష్ బాబును కలిసే విధంగా ఏర్పాట్లు చేయండి అన్నారు. అనంతరం పుత్త మాట్లాడుతూ వేరే నియోజకవర్గం నేను జోక్యం చేసుకోవద్దు అయితే ఎమ్మెల్యేతో మిమ్మల్ని కలిపే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ బాబు తీసుకువెళ్లేందుకు కృషి చేస్తానన్నారు.

# కేంద్ర ప్రభుత్వం రాయలసీమపై కన్నులు తెరవాలి...

### ఇంకెన్నాళ్లు బానిస బతుకులు ..?

### కేంద్ర ప్రభుత్వం పైన డాక్టర్. కుంచం ధ్వజం.....

కడప**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** కేంద్ర ప్రభుత్వం రాయలసీమపై కన్ను తెరవాలి, తరతరాలుగా రాయలసీమకు పాలకులు అన్యాయం చేస్తున్నారని, ఈ కన్నీళ్లు ఈ బానిస బతుకులు అని రాయలసీమ రాష్ట్ర సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, ఉద్యమ నేత డాక్టర్ కుంచం వెంకటసుబ్బారెడ్డి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న రాయలసీమ రైతుల కష్టాలు ఏ నాటికి నెరవేరుతాయో కాలమే చెప్పాలన్నారు. తరతరాలకు వెనుకబడి పోతున్న దుస్థితిని రాయలసీమ రైతులు ఇంకెంత కాలం భరించాలని ప్రశ్నించారు. పాలకులు మారినప్పుడల్లా రాయలసీమ సాగునీటి ప్రాజెక్టులు. కొత్త కొత్త ప్రాజెక్టులు గుర్తుకు వస్తాయని ఎక్కడా లేని అభిమానం ప్రేమ ఆప్యాయత రాయలసీమాపై వలకబోస్తారని తెలిపారు. 1985 సంవత్సరంలో ఎన్ టి రామారావు రెండవసారి అధికారంలోకి వచ్చారని 1986,87 సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ పార్టీ నేతలు వై ఎస్ రాజ శేఖర్ రెడ్డి డాక్టర్ ఎం వి మైసూరా రెడ్డి బొజ్జా రెడ్డి, బి.శేషశయన రెడ్డి మరియు డాక్టర్ ఎం వి రమణరెడ్డి మొదలైన వారు రాయలసీమ లో సాగునీటి ప్రాజెక్టుల కోసం ఉద్యమించే రోజులు ఉద్యమాల తీవ్రత ఎక్కువగా ఉందని భావించి ముఖ్యమంత్రిగా ఉన్న రామారావు గాలేరు నగరి, హంద్రీనీవా సుజల స్రవంతి ప్రాజెక్టులను ప్రకటించారు. తరువాత 1995 సంవత్సరం లో అధికారంలోకి వచ్చిన చంద్ర బాబు నాయుడు రాయలసీమను సస్యశ్యామలం చేస్తామని చెప్పడం తో రాయలసీమ రైతులు ఎన్నో ఆశలు నింపుకున్నారన్నారు. ప్రాజెక్టుల కోసం ఉద్యమాలు చేసిన వైయస్ రాజశేఖర్ రెడ్డి 2003 సంవత్సరంలో రాష్ట్రం అంతా పాదయాత్ర చేశారని 2004 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అఖండ విజయం సాధించి అధికారం లో కి వచ్చింది. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారన్నారు. జలయజ్ఞం పేరుతో రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణనికి శ్రీకారం చుట్టారన్నారు. ముఖ్యంగా కడప జిల్లాలో గండికోట ప్రాజెక్టు నిర్మాణం చేపట్టారు. అలాగే గాలేరు నగరి హంద్రీనీవా సుజల స్రవంతి పథకాల మొదటి దశకు శ్రీకారం చుట్టారన్నారు . తన 5 సంవత్సరాల పరిపాలన కాలంలో గండికోట ప్రాజెక్టు ను మరియు 11 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్న పోతిరెడ్డి పాడు హెడ్ రెగ్యులేటర్ ను 44 వేల క్యూసెక్కుల నీటి ప్రవాహానికి పెంచి నిర్మించడం ద్వారా 2006 సంవత్సరంలో తెలుగు గంగా ద్వారా మొదటి సారిగా కడప జిల్లా కు నీరు విడుదలయ్యాయని చెప్పారు. జలయజ్ఞంలో మరో ముఖ్యమైన ప్రాజెక్టు దుమ్ముగూడెం నాగార్జునసాగర్ టైల్ పాండ్ దుమ్ముగూడెం ద్వారా గోదావరి జలాలను నాగార్జున సాగర్ లోనికి ఎత్తిపోతల పథకం కింద నీటిని పంపిస్తారు 160 టీఎంసీల గోదావరి జలాలను నాగార్జున సాగర్ లోనికి పంపడం ద్వారా ఆ నీటిని కృష్ణా డెల్టా కు విడుదల చేస్తారన్నారు.. ఆ మేరకు ఆదా అయ్యే నీటిని శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమ ప్రాజెక్టు లకు మల్లిస్థారు. రాజశేఖర్ రెడ్డి మరణంతో ఆ ప్రాజెక్టు నిర్మాణం ఆగి పోయిందన్నారు. .2014 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగ్దుశం పార్టీ అధికారం లోకి వచ్చింది. చంద్ర బాబు నాయుడు ముఖ్య మంత్రి అయ్యారన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆ లష్యం అవుతు%శీ%దని పోలవరం కుడి కాలువ ద్వారా పట్టిసీమ ఎత్తిపోతల పథకం కింద గోదావరి జలాలను 80 టీఎంసీల నీటిని కృష్ణా డెల్టా కు తరలిస్తారు ఆ మేరకు అదా నీటిని శ్రీశైలం ప్రాజెక్టు నుండి రాయలసీమ ప్రాజెక్టు లకు తరలిస్తారు. రాయలసీమ సస్య శ్యామలమవుతుందని ఉదరగొట్టే ప్రసంగాలు చేశారన్నారు. రాయలసీమ రైతులు పెట్టుకొన్న ఆశలు అడియాశలు అయ్యాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2019 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చింది.2020లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఉన్న సమయం లో రాయలసీమ ఎత్తి పోతల పథకం పనులు చేపట్టారు 45 వేల క్యూసెక్కుల ప్రవాహం ఉన్న నీటిని 80 వేల క్యూసెక్కుల ప్రవాహం నకు పెంచి నిర్మించడం ద్వారా రాయలసీమ ప్రాజెక్టులకు వరద నీటిని అందించే ప్రయత్నం చేశారన్నారు. ఆ



పథకం పనులు ఆ గిపోయాయని. మరొకసారి రాయలసీమ మోసపోయిందన్నారు. పార్టీలు అధికారం లోకి వచ్చిన ప్రతీ సారి ఏ ధో విధంగా రాయలసీమ ప్రాంతం సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాక నష్ట పోతూనే ఉందన్నారు. 2024 అధికారం లోకి వచ్చిన చంద్ర బాబు నాయుడు ఏడాది తర్వాత పట్టిసీమ పోయింది మరల ఒక కొత్త ప్రాజెక్టుతో ముందుకు వచ్చారని తెలిపారు. పోలవరం బనక చర్ల ప్రాజెక్టు సముద్రంలోకి వృథాగా పోయే గోదావరి జలాలను 200 టిఎంసి ల నీటిని పోలవరం బనక చర్ల పథకం ద్వారా రాయల సీమకు మళ్లించి సీమ ను సస్యశ్యామలం చేస్తామని పాలకులు మాట్లాడుతున్నారన్నారు. వినే వారు ఉంటే చెప్పే వారు ఎక్కువ ఉంటారు అని ఏమి చెప్పినా రాయలసీమలో అంతే కదా అని రాయలసీమ రైతులను ఎన్ని రకాలుగా ప్రలోభాలు పెడతారో చూస్తూ ఊరుకో అన్నారు. గత 42 సంవత్సరాలుగా రాయలసీమ రైతులు సాగునీటి పరంగా నష్ట పోతూనే ఉన్నారని నాలుగు దశాబ్దాలుగా సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేయలేక పోయారన్నారు. ఈ సారైనా గోదావరి జలాలను రాయలసీమ ప్రాజెక్టులకు తరలిస్తారు అని రాయలసీమ రైతులు ఎంత గానో ఆ శ లు పెట్టుకొన్నారు. ఇకపోతే1500 కోట్ల రూపాయలతో నిర్మాణం పూర్తి అయ్యే సిద్ధేశ్వర ము బ్రిడ్జి కమ్ బ్యారేజ్ నిర్మించాలని 9 సంవత్సరాలుగా రైతులు కోరుతున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపి ఈ ఏడాదైనా నిర్మాణం చేపట్టాలని రైతులు కోరుతున్నారన్నారు. 60 టీఎంసీల నీరు ఆదా అయ్యే అవకాశం ఉందని తెలంగాణ లోని మహబూబ్ నగర్ జిల్లా, నల్గొండ జిల్లాకు కూడా ఎంతో ప్రయోనకరంగా ఉంటుందని వెంకట సుబ్బారెడ్డి తెలిపారు. ఆదిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# పిల్లల ఎదుగుదలకు చర్యలు చేపట్టండి

## సూపర్ వైజర్ సురేఖ



కూడేరు కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: మూడేళ్ల లోపు పిల్లలు శారీరకంగా ..మానసికంగా ఎదగాలంటే వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ సూచించారు. పోషణ మాసోత్సవాల్లో భాగంగా సోమవారం జల్లిపల్లి అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎదుగుదలకు తీసుకోవాల్సిన చర్యలపై తల్లులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజాగ్ సురేఖ మాట్లాడారు .పిల్లలకు తగినంత పోషకాహారాన్ని అందించాలన్నారు .వారితో ఆనందంగా గడుపుతూ మాట్లాడాలని తెలియజేశారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు పిల్లల తల్లులు, బాలింతలు పాల్గొన్నారు.

# మొక్కలను విరివిగా నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసుకోవాలి.

## -జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్-





పుట్టపర్తి, కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: జిల్లా వ్యాప్తంగా విరివిగా మొక్కలను నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని పి జి ఆర్ ఎస్ హాల్ నందు అటవీశాఖ వన విభాగం అధికారులు కలెక్టర్, జేసీలకు మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో చేపట్టిన జిల్లాలో చేపట్టినందుకు మొక్కల పెంపకంపై కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ప్లాంటింగ్ సీజన్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు, పౌరులు ఒక కోటి మొక్కలను విరివిగా నాటి వాటిని చెట్లుగా ఎదిగేంత వరకు దత్తత తీసు కోవాలని పిలుపునిచ్చారు. దీని కొరకు ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా సామాజిక వన విభాగం ఆధ్వర్యంలోని 15 లక్షల మొక్కలను సిద్ధంగా ఉంచడమైనది. అదనంగా ఇతర ప్రదేశాల నుండి ఈ ప్రాంతానికి అనుకూలమైన స్థానిక ప్రజలకు కావలసిన మొక్కలను ఇతర ప్రదేశాల నుండి కూడా తెప్పించుకొనుటకు మౌఖిక అనుమతులను ఇవ్వడం జరిగిందని అన్నారు. కావున జిల్లాలోని రైతులు, ప్రైవేటు సంస్థలు, ప్రభుత్వ శాఖల అధికారులు, అనధికారులు, ఎన్జీవోలు, విద్యాసంస్థలు, గ్రామ పంచాయతీలు మొదలగువారు వారి వారి వ్యక్తిగత మరియు సామాజిక ప్రదేశాలలో నాటడానికి కావలసిన మొక్కల వివరాలను శ్రీ సత్యసాయి జిల్లా సామాజిక వనవిభాగం డివిజనల్ అటవీ శాఖ అధికారి వారికి వెంటనే తెలపాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో ఇప్పుడు అందుబాటులో ఉన్న 15 లక్షల మొక్కలను అక్టోబర్ రెండో తేదీ నాటికి నాటాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, జిల్లా అటవీశాఖ అధికారి చక్రపాణి సోషల్ ఫారెస్ట్ అధికారి శ్రీనివాసులు, అధికారులు ఇన్చార్జి డిఆర్ఓ సూర్యనారాయణ రెడ్డి పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యటిం క్షేత్రస్థాయిలో వరి పొలాలను పరిశీలన


## వరిలో అగ్గి తెగులు లక్షణాలను గుర్తించడం

## సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి



కమలాపురం కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: కమలాపురం మండలం గంగవరం గ్రామంలో సహాయ వ్యవసాయ సంచాలకులు ఏవీ నరసింహారెడ్డి పర్యటిం క్షేత్రస్థాయిలో వరి పొలాలను సందర్శించడం జరిగింది. వరిలో అగ్గి తెగులు లక్షణాలను గుర్తించి ఈ తెగులు ఆకులపై గోధుమ రంగు అంచులతో ఉండి మధ్యలో బూడిద రంగు గల నూనె కండ ఆకారపు మచ్చలు ఏర్పడి ఆకులు ఎండిపోయి తగలబడినట్లు కనిపిస్తాయని తెలిపారు. పిలకల కనుపులు వద్ద ఆశిస్తే ఆ ప్రదేశం వద్ద వెన్నులు విరిగి క్రిందకు వాలిపోయి తాలులేని సగం గింజలు ఏర్పడతాయని తెలిపారు. వాతావరణంలో అధిక తేమ శాతం మరియు ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండడము, వర్షపు జల్లులకు రావడం వంటి వాతావరణ పరిస్థితులలో అగ్గి తెగులు ఉధృతి అధికమవుతుందని తెలియజేశారు. ఈ లక్షణాలు గుర్తించి రైతులకు అగ్గి తెగులు నివారణకు ఐసోప్రతియోలోన్ 1.5 %ఎశ్రీ% ఒక లీటరు నీటికి లేదా ట్రై సైక్లోజో ల్ 0.6 %ఎశ్రీ% ఒక లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని రైతులకి తెలియజేశారు.

# బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో అమ్మవారు



పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: సోమవారం ఉదయాస్తమాన కలశ ప్రతిష్ట, నవగ్రహ కలసారాధన, మరియు అంకురార్పణ కార్యక్రమాలతో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాగా మొదటి రోజు అమ్మవారి శాలలో బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో వాసవి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భారతీయ సాంప్రదాయ పండుగలో అత్యంత పవిత్రమైన పండుగగా భావించే నవరాత్రి ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉండగా సోమవారం సాంప్రదాయ పద్ధతులలో ఉదయాస్తమాన విశేష పూజలలో భాగంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు, ఆర్యవైశ్య సంఘం మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ప్రధానార్చకులు నవీన్ కుమార్ శర్మ మరియు ఓలమయ్య శర్మాల పర్యవేక్షణలో ఉభయదారులచే అగ్ని ప్రతిష్ట, గణపతి హోమం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి మూల మంత్ర హోమం కార్యక్రమాలు సాయంకాల సమయాన బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. సమస్త దేవీ మంత్రాలలో కంటే బాల మంత్రం ఎంతో గొప్పదని ప్రారంభ విద్యను అభ్యసించే వారికి మొట్టమొదట బాల మంత్రాన్ని ఉపదేశిస్తారని శ్రీ చక్రంలో మొదటి దేవత బాలాదేవి అని, బాలాదేవి అనుగ్రహంతో పొందితేనే మహా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహాన్ని పొందగలుగుతారన్నది నిత్య సత్యమని భక్తులకు పూర్ణఫలం అందించే అలంకారం శ్రీ బాలాదేవి అని అమ్మవారి అలంకారం పై సంపూర్ణ విశ్లేషణగా తెలియజేశారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించారు.

# దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీ దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ




పులివెందుల కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: పులివెందుల పట్టణ పరిధి నడిబొడ్డున కొలువై ఉన్న శ్రీ అంకాలమ్మ దేవి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు శ్రీ దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. దేవి శరన్నవరాత్రులను పురస్కరించుకొని ఆలయ ప్రధాన అర్చకులు సురేష్ ఆధ్వర్యంలో ఉదయాస్తవాన అంకాలమ్మ తల్లికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన కుంకుమార్చన పట్టు వస్త్రాలంకరణ తదితర పూజ కైకరియాల అనంతరం అమ్మవారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బ్యాటరీ ప్రసాద్ మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రులు మొదటిరోజు అంకాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం దీక్షాబంధనీ దేవి అలంకారంలో అంకాలమ్మ దర్శనమివ్వగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి దీవెనలు పొందడం జరుగుతుందని, ప్రతిరోజు అమ్మవారు కుక్కకు అలంకారంలో భక్తులకు దర్శనమిస్తుందని, జరగనున్న ఉత్సవాల రోజుల్లో భక్తులకు ఎటువంటి ఆటంకాలు లేకుండా చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు అనంతరం ఆలయ నిర్వహణ ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఎండోమెంట్ నిర్వాహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# ఆర్డీటీ సంస్థ మా జిల్లాకు గొప్ప వరం.. ఆసంస్థను కాపాడండి

## ఆ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయాలి

## అసెంబ్లీలో వాణి వినిపించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

## రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ

## విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే సునీత

## వేరుసెనగ, టమోటా, మొక్కజొన్న రైతులను

## ఆదుకోవాలన్న ఎమ్మెల్యే సునీత



రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: దేశంలోనే అత్యంత కరవు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లాకు ఆర్డీటీ సంస్థ ఒక వరం లాంటిదని.. ఆ సంస్థను కాపాడాల్సిన బాధ్యత మన ప్రభుత్వంపై ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అసెంబ్లీలో తన వాణిని వినిపించారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఎమ్మెల్యే సునీత జీరో అవర్ లో ఆర్డీటీ సమస్య గురించి, లఘు చర్చ సందర్భంలో వ్యవసాయ రంగంలో ఉన్న సమస్యల్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. గత 50సంవత్సరాలకు పైగా అనంతపురం జిల్లాలోనే కాకుండా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో మొత్తం 152 మండలాల్లో, సుమారు 4వేల గ్రామాల్లో, 5లక్షల కుటుంబాలకు ఈ సంస్థ ద్వారా సేవలందుతున్నాయన్నారు. సుమారు 20లక్షల మందికి పైగా ఈ సంస్థపై ఆధారపడ్డారన్నారు. వైద్యం, విద్య, వ్యవసాయం, గృహ నిర్మాణాలు, క్రీడలపరంగా ఈ సంస్థ చాలా సేవలందిస్తోందన్నారు. ఆర్డీటీ అంటే ఏ పార్టీకో, కులానికో, మతానికో సంబంధించింది కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన కీలకమైన సేవలు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. దీనిపై జిల్లా టీడీపీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు సూచన మేరకు రాష్ట్ర ఎంపీల సహకారంతో కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిసి విజ్ఞప్తి చేశామన్నారు. అయినా కేంద్ర ప్రభుత్వం నుంచి ఇంకా ఎలాంటి స్పందన లేదని.. అందుకే సభ ద్వారా కేంద్రానికి ప్రతిపాదన పంపించాలన్నారు. ఇప్పటికే మంత్రి లోకేష్ మాంచో ఫెర్రర్ తో సమావేశమై ఆర్డీటీ సేవలు ఆగకుండా కొనసాగేలా కేంద్రంతో మాట్లాడతామని హామీ ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలిపారు.

### మా జిల్లా రైతులను ఆదుకోండి.. పరిటాల సునీత

సోమవారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో రెండవ సారి లఘు చర్చ సందర్భంలో ఎమ్మెల్యే పరిటాల సునీతకు అవకాశం రాగా.. జిల్లా రైతుల ఇబ్బందులను సభ దృష్టికి తీసుకెళ్లారు. జిల్లాలో కేవలం వర్షాధారంగానే 7లక్షల హెక్టార్ల వరకు పంటలు సాగవుతాయని.. ప్రతి ఏటా అతివృష్టి లేదా అనావృష్టి వలన పంటలు నష్టపోతున్నారన్నారు. మాకు ప్రధాన పంట వేరుసెనగ అని.. ప్రతి ఏటా పంటలు వేయడమే తప్ప లాభం తీసుకున్న సందర్భాలే లేవన్నారు. కనీసం పెట్టుబడులు కూడా రాక ఇబ్బందులు పడే పరిస్థితి ఉంటుందన్నారు. ఈసారి కూడా ఖరీఫ్ సీజన్ లో రైతులకు పెట్టుబడి సాయం కింద 7వేల రూపాయలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చాయన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ లో జిల్లాలో వర్షాలు సకాలంలో రాక పంటలు వేయలేకపోయారన్నారు. అరకొరగా విత్తనం సాగైనా.. వర్షాలు లేక అది ఎండిపోయిందన్నారు. ఆగష్టు నెలలో కురిసిన వర్షానికి కొంత వరకు పంట సాగైనా అది కూడా సరిగా లేదన్నారు. గత ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వంలో ఇన్సూరెన్స్ వ్యవస్థను నాశనం చేశారన్నారు. ప్రీమియం మేమే చెల్లిస్తామంటూ.. రైతులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. ఇప్పుడు మరోసారి రైతులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందని.. కాకపోతే ఈ ఏడాది ఇన్సూరెన్స్ కొంత మంది చేసుకోలేకపోయారన్నారు. అక్కడక్కడ ఈ-క్రాప్ కూడా చేయించుకోలేదన్నారు. అలాంటి రైతులకు మరోసారి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు వేరుసెనగకు ప్రత్యామ్నాయంగా మొక్కజొన్న, కంది, ఆముదం పంటలు వేస్తున్నారన్నారు. ఇందుకు ప్రభుత్వం నుంచి సహకారం కావాలని కోరారు. ప్రస్తుతం మార్కెట్లో మొక్కజొన్న ధరలు పడిపోతున్నాయని.. కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఆదుకోవాలన్నారు. అలాగే టమోటా ధరలు తగ్గాయని ఈ విషయంలో కూడా ప్రభుత్వం మార్కెటింగ్ శాఖ ద్వారా టోమోటా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేసేలా సహకారం అందించాలన్నారు. ఉల్లి రైతులకు హెక్టారుకు 50వేలు ఇస్తున్నందుకు ఎమ్మెల్యే పరిటాల సునీత ధన్యవాదాలు తెలిపారు.

# బాధ్యతల్లో రాణించాలంటే జర్నలిస్టులు అధ్యయనం చేయాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య.

## జర్నలిస్టులకు అక్రిడేషన్, హెల్త్ కార్డులు ఇవ్వాలి.


## జర్నలిస్టుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి.



వరంగల్ కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: జర్నలిస్టులు వారి బాధ్యతల్లో రాణించాలంటే నిరంతరం అధ్యయనం చేయాలని టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అసెంబ్లీ మీడియా కమిటీ సభ్యులు బీ. బసవ పున్నయ్య అన్నారు. సోమవారం వరంగల్ శివనగర్ లోని సాయి కన్వెన్షన్ హల్ లో టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా మహాసభలు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పొడేటి అశోక్ అధ్యక్షతన జరిగాయి. ఈ మహాసభలకు ముఖ్య అతిథిగా టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. బసవపున్నయ్య, అతిథులుగా ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శులు చంద్రశేఖర్, రాజశేఖర్, దయాసాగర్, రఘు, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు కార్యదర్శి టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బసవపున్నయ్య మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు, వృద్ధ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యాలు మహిళ జర్నలిస్టులకు రవాణా సౌకర్యం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డుల ఇవ్వాలని డిమాండ్ చేశారు. యూనియన్ సమిష్టి నిర్ణయం మేరకు పని చెయ్యాలని, నిబంధనల ప్రకారం జర్నలిస్టుల సమస్యపై పని చెయ్యాలని సూచించారు. కానీ నాయకత్వం మారుతుందనే భయంతో వరంగల్ లో తమ సంఘం ఆధ్వర్యంలో కొందరు కమిటీలు వేస్తున్నారని ఆరోపించారు. అవి చెల్లవని, రాష్ట్ర కార్యదర్శుల సమక్షంలో వేసిన ఈ కమిటీనే చెల్లుతుందని తెలిపారు. ప్రభుత్వం త్వరలో జర్నలిస్టులకు అవార్డులు ఇవ్వబోతుందని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు జర్నలిస్టులు కృషి చేయాలని సూచించారు. టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజల సమస్యలపై వార్తలు రాయాలని, తమ సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ ఇన్ ఛార్జ్ ఈ. చంద్రశేఖర్ మాట్లాడుతూ టీ డబ్ల్యూ జే ఎఫ్ మహాసభల సందర్భంగా వరంగల్ పోరాటస్ఫూర్తిని చూపిన జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టులతో నడుస్తున్న సంఘం టీ డబ్ల్యూ జే ఎఫ్ అని, తమ సభ్యుల కోసం, జర్నలిస్ట్ ల కోసం అహర్నిశలు కృషి చేస్తోందని పేర్కొన్నారు. జీ రఘు మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇండ్లు ఇండ్ల స్థలాలకోసం, ఆరోగ్య భద్రత కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. పలు తీర్మాణాలను చేశారు. కార్యక్రమం లో టీ డబ్ల్యూ జే ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మచ్చిక వెంకటేశ్వర్లు, భూపాలపల్లి జిల్లా బాధ్యులు సతీష్, హనుమకొండ జిల్లా బాధ్యులు టీవీ రాజు, అంతడుపుల శ్రీనివాస్, వరంగల్ జిల్లా నాయకులు ఈర్ల సురేందర్, గాయపు రాజు రెడ్డి, ఆనంతుల రమేష్, బోనాల సాంబయ్య, కిషన్ నాయక్, కొమ్ము రాజు, తదితరులు పాల్గొన్నారు. నూతన కమిటీ ఎన్నిక టీ డబ్ల్యూ జే ఎఫ్ వరంగల్ జిల్లా నూతన అధ్యక్షుడిగా పొడేటి అశోక్, కార్యదర్శిగా చిలువేరు శ్రీకాంత్, కోశాధికారి గా గాయపు రాజు రెడ్డి, జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఆనంతుల రమేష్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా మచ్చిక వెంకటేశ్వర్లు, ఈర్ల సురేందర్, జోగుల కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా కందికట్ల వెంకట్, కొమ్ము రాజు, గుగులోత్ కిషన్, బోనాల సాంబయ్య, సహాయ కార్యదర్శులుగా గవినోళ్ల విజయ్ భాస్కర్ రెడ్డి, గడ్డం భాస్కర్, మొదరబోయిన శ్రీనివాస్, సధిరం కుమార్, జిల్లా రమేష్, 15 మంది ఈసీ సభ్యుల ను ఎన్నుకున్నారు.

# లక్ష్యసాధన కొరకు కృషి చేయాలి....

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్







అనంతపురం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా స్వీకరించే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీఓపెన్ తావివ్వకుండా నాణ్యతతో పరిష్కరించాలని సంబంధిత శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డి ఆర్ ఓ మలోలా తో కలిసి పి జి ఆర్ ఎస్ ,ఉపాధి హామీ, ఈ - క్రాప్, హౌసింగ్, ఆటో సేవ తదితర అంశాలపై డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అనేక కార్యక్రమాలను ప్రజలకు చేరువగా అందిస్తున్నదని అందువలన సంబంధిత శాఖ పనిచేస్తూ లక్ష్యసాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్ తెలిపారు. ముఖ్యంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలన్నారు. నాణ్యతతో కూడిన పరిష్కార మార్గం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టిని సారించి సమస్యలను పరిష్కరించాలన్నారు. జిల్లాలోని పలు మండలాల్లో రెవెన్యూ, కోర్టు కేసులు, మునిసిపల్ తదితర శాఖలకు చెందిన అంశాలకు సంబంధించి అర్జీలు పదే పదే వస్తున్నాయని ఇకపై మండల స్థాయిలోనే వాటిని పరిష్కారం చేయాలని ఆదేశించారు. అలా జరగని పక్షంలో చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హెచ్చరించారు. డివిజన్ స్థాయి అధికారులు కూడా పెండింగ్ కేసులను పరిశీలించి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ జరిగే సమయంలో డివిజన్ మరియు క్షేత్రస్థాయి అధికారులు కచ్చితంగా ఆయా ప్రధాన కేంద్రాల నుంచి హాజరు కాలవాలని తెలిపారు. సుమారు 493 రీఓపెనింగ్ కేసులు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే పూర్తి చేయాలన్నారు. సమస్యల పరిష్కారంలో భాగంగా డివిజన్ మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పర్యటన వివరాలను జాయింట్ కలెక్టర్ కు నివేదించాలన్నారు. రీ ఓపెన్ అయిన వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని దీనికై ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసుకొని ఆడిట్ రూపంలో నివేదించాలన్నారు. అర్జీలను నాణ్యతతో పరిష్కరించాలని ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. బియాండ్ ఎస్ ఎల్ ఓ అర్జీల సంఖ్య పూర్తిగా తగ్గాలని వీటికి వెంటనే పరిష్కారం చూపాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులందరికీ పనులు కల్పించి లేబర్ బడ్జెట్ సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని ఉదయం 6 నుంచి 8 గంటల లోపు క్షేత్రస్థాయి పనుల పర్యవేక్షణతో పాటు మస్టర్ తనిఖీ చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఆదేశించారు. జిల్లాలో మండలానికి ఇచ్చిన లక్ష్యాన్ని 80% సాధించాలని ప్రతి మండలంలో కనీసం 200 మంది ని ఉపాధి పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెట్ట భూముల్లో ఉద్యాన పంటల సాగు లక్ష్యాలను అక్టోబర్ 2 నాటికి 100% పూర్తి చేయాలని అదేవిధంగా ఇతర ప్లాంటేషన్ కార్యక్రమాలను కూడా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సరాసరి వేతనం ప్రతి శ్రామికుడు కూడా రూ. 300 పొందే విధంగా పని కేటాయించి వారితో ఉపాధి సిబ్బంది పనులు చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మండల వ్యవసాయ అధికారులు రైతు సమస్యలను ముందస్తుగా గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని క్షేత్రస్థాయిలో రైతుల ఈ పంట నమోదు ప్రక్రియ వేగవంతం చేసి 100% పూర్తి చేయాలన్నారు. వ్యవసాయ ,ఉద్యానవన శాఖ సమన్వయంతో సత్ఫలితాలు సాధించాలన్నారు. అలాగే హౌసింగ్ సమన్వయ అధికారులు సకాలంలో ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు. స్వమిత్రా పథకం అమలులో గ్రామ సర్వేయర్లు బాధ్యతగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. మండల స్థాయిలోని తాసిల్దార్లు ఎంపీడీవోలు ఉపాధి హామీ సిబ్బంది సర్వేయర్లు తమ పరిధిలో ఉన్న పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# జిల్లా అభివృద్ధికి కృషి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్

## పి జి ఆర్ ఎస్ కు 540 అర్జీలు



అనంతపురం, కదిలించే వార్త/ సెప్టెంబర్ 22: జిల్లాలో అభివృద్ధి పథంలో నిలిపేందుకు ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న అధికారులు, ఉద్యోగ, సిబ్బంది అంకిత భావం కలిగి సమన్వయంతో పనిచేసి జిల్లా అభివృద్ధికి తోడ్పాటు అందించాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని రెవెన్యూ భవనంలో జిల్లా అధికారులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించి పలు సూచనలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణన్ శర్మ, డిఆర్ఓ మలోలా, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ మాట్లాడుతూ అనంతపురం కు జిల్లా ఎంతో విశిష్టత ఉందని అందరి సహకారంతో జిల్లాను అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ స్పష్టం చేశారు. అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన అర్జీలను పారదర్శకంగా సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి సంబంధిత శాఖ అధికారులు సమయపాలన పాటించి నిర్ణీత సమయానికి హాజరుకావాలని ప్రతి అంశంలో సమయాన్ని పాటించడం అత్యంత ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. 3 0 7 8 ఫీడ్ బ్యాక్ సరిగా నమోదు కాని పరిస్థితి సరైనది కాదన్నారు. చిన్న చిన్న విభాగాలకే అయిన సంబంధిత శాఖ అధికారులు అర్జీలను వ్యక్తిగతంగా పరిశీలించి అందులో ఉన్న విషయాలను గ్రహించి నాణ్యమైన పరిష్కార మార్గం ద్వారా సమస్యలను పూర్తి చేయాలన్నారు. రాష్ట్రంలోఅత్యంతవెనుకబడిన జిల్లాలో ఒకటిగా నివేదికలు రావడం ఆందోళన కలిగించి%శీ% దని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పి జి ఆర్ ఎస్ ద్వారా ప్రజల నుండి స్వీకరించే అర్జీలను మండల డివిజన్, స్థాయి అధికారులు కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. పి జి ఆర్ ఎస్ అర్జీలపై నిర్లక్ష్యాన్ని వీడి నిర్ణీత సమయంలో సమస్యలను పూర్తి చేయాలన్నారు. ప్రధాన కేంద్రంతో పాటు క్షేత్రస్థాయి లో ని అన్ని శాఖ అధికారులు బాధ్యతగా పనిచేసే ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పునరుద్ఘాటించారు. మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అన్ని స్టాట్యూటరీ మీటింగ్ సోమవారం నాటికి ముగిసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ప్రతివారం ఆర్డీవోలు ,డిపిఓలు, డీఏవోలు గ్రీవెన్స్ రీ డ్రెస్ ల్ పై తప్పనిసరిగా ఆడిట్ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ ,పోలీస్, సర్వే శాఖలపై ఎక్కువ ఫిర్యాదులు వస్తున్నందున వీటిని పూర్తిస్థాయిలో పరిష్కరించే విధంగా సంబంధిత శాఖ అధికారులు ప్రత్యేక దృష్టిని సారించాలని సూచించారు. ఆర్డీవోలు ప్రతి రెండు రోజులకు ఒకసారి ఇపిటిఎస్ పనులను ప్రత్యేకంగా మానిటరింగ్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టర్లకే కాక ఆపరేటర్లు కూడా బాధ్యత తీసుకొని పూర్తి వివరాలతో నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యమైన కోర్టు కేసులు ముందుగానే తనతోచర్చించిహాజరుకావాలని తెలిపారు. దీనికి సంబంధించి సమగ్ర నివేదికలను సిద్ధం చేసి తన వద్దకు తీసుకురావాలని తెలిపారు. ఫైళ్లను సరైన రీతిలో ప్రత్యుత్తరాలు చేసి ఈ ఆఫీస్ ద్వారా పంపాలన్నారు. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ అందే విధంగా కృషి చేయాలని అన్నారు. అలాగే ఐసిడిఎస్, వైద్య ఆరోగ్యశాఖ, డి ఆర్ డి ఏ, పరిశ్రమల శాఖ మెప్మా, తదితర శాఖలలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వ పథకాలపై విజయగాథలను సేకరించాలని దీనిపై కూడా ప్రజల్లోకి వెళ్లి ఫలితాలను ఆయా శాఖల ద్వారా విస్తృతపరచాలని కలెక్టర్ సూచించారు. సోషల్ మీడియాలో కూడా ఈ కార్యక్రమాలకు విస్తృతంగా ప్రచారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ రామకృష్ణారెడ్డి, ఎస్ డి సీలు ఆనంద్, మల్లికార్జున, తిప్పే నాయక్, వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ వివిధ శాఖలకు చెందిన అధికారులు అర్జీదారుడు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు, ఉద్యోగుల చట్టబద్ధ హక్కు 8 గంటల పని దినాన్ని 10 గంటలుగా అసెంబ్లీలోమార్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి!

## సిఐటియు డిమాండ్




అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** శుక్రవారం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఇంతవరకు రాష్ట్రంలో అమలులో ఉన్న 8 గంటల పని దినాన్ని 10 గంటల పని దినంగా మారుస్తూ నిర్ణయం చేయడాన్నీ సిఐటియు తీవ్రం గా ఖండించింది! అనంతపురం జిల్లా కేంద్రంలోని టవర్ క్లాక్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు! ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ మాట్లాడుతూ... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయని అందులో భాగంగానే శుక్రవారం అసెంబ్లీలో 8 గంటల పరిధినాన్ని 10 గంటలుగా మారుస్తూ కూటమి ప్రభుత్వం నిర్ణయించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. కూటమి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక, ఉద్యోగ వ్యతిరే విధానాలకు వ్యతిరేకంగా కార్మిక, ఉద్యోగ వర్గాలు పోరాడుతాయని హెచ్చరించారు. 1920 వ సంవత్సరం లోనే స్వతంత్ర పోరాటంలో, భాగంగా 8 గంటల పని దినం నినాదాన్ని గాంధీ మహాత్ముడు తో పాటు వివిధ కార్మిక సంఘాలు పిలుపునిచ్చాయని దానికి అనుగుణంగానే అప్పటినుండి ఎనిమిది గంటల పని దినం మన దేశంలో అమలు జరుగుతుందని తెలిపారు. స్వాతంత్ర్యం తర్వాత 1948లో పారిశ్రామిక చట్టం దేశంలో అమలు ప్రారంభమైనప్పటి నుండి 8 గంటల పని దినం అనేది దేశంలో అమలు జరుగుతుందని,అంతటి చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని ఈరోజు తుంగలో తొక్కడం అత్యంత హేయమైన చర్య అని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు దాసోహం అయ్యాయి అనటానికి ఇదే ఉదాహరణ అని తెలిపారు! ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఎనిమిది గంటలకు పని దినాన్ని 10 గంటల పని దినంగా మారుస్తూ కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఉప సంహరించు కోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ సమస్యపై రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు గోపాల్, ముత్తుజా, రామాంజనేయులు,వెంకటనారాయణ మెడికల్ రేప్స్ యూనియన్ మనోహర్, చంద్ర, సురేంద్ర, విశ్వనాథ్ శివప్రసాద్, భాష, మహేష్, వెంకట్ రాముడు, ఆటో యూనియన్ నాయకులు ఆజాం భాష, స్వాతి,పెద్దన్న, నల్లమ్మ, లక్ష్మీ, బేబీ వివిధ రంగాల కార్మికులుపాల్గొన్నారు.

# జిల్లా లో బలవంతపు భూ సేకరణ ఆపాలని

### 2013 భూసేకరణ చట్టం అమలు చేయాలని

### ఈనెల 24న విజయవాడ లో జరుగు మహాధర్నాలో రైతులు కూలీలు పాల్గొని జయప్రదం చేయండి




అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** రైతుసంఘం జిల్లా కార్యాలయం లో విలేఖరుల సమావేశంలో ఎపి రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఆర్ చంద్రశేఖర్ రెడ్డి కౌలు రైతుసంఘం జిల్లా కార్యదర్శి ఎం బాలరంగయ్య జిల్లా ఉపాధ్యక్షులు వి శివారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు ఓన్నూరప్ప పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో సోలార్ పేరుతో జరుగుతున్న రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పై రాష్ట్ర ప్రభుత్వం సోలార్ ప్రాజెక్టులకు భూమి కేటాయించే విధానాన్ని రద్దు చేయాలని సోలార్ కంపెనీలు భూమి కొనుగోలు సందర్భంగా పెడుతున్న నియమ నిబంధనలు రైతుల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నాయి. 30 సంవత్సరాల లీజు ఒప్పందం వల్ల రైతు దీర్ఘకాలంలో భూమి మీద హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది. రైతుల నుండి భూములు తీసుకున్న సోలార్ కంపెనీ ఆ భూములను బ్యాంకులో తనకాపెట్టి పెద్ద మొత్తంలో రుణం తీసుకుని బ్యాంకుకు తిరిగి చెల్లించకపోతే ఆ భూమిపై రైతు హక్కు కోల్పోతాడు. రైతుకు సోలార్ కంపెనీకి వివాదం వస్తే కోర్టుకు వెళ్లాలంటే సోలార్ కంపెనీ కార్పొరేట్ సిటీలో ఉండే కోర్టులోనే కేసు వేయాలని నిబంధన ఉంది ఇది పూర్తిగా రైతుకు వ్యతిరేకం. రైతు నివాసం ఉన్న తాలూకా పరిధిలోనే ఉండే సివిల్ కోర్టులో పరిష్కరించుకునే అవకాశం ఉండాలి. లీజ్ ఒప్పందం పది సంవత్సరాలకు దాటకుండా ఉండాలి. ప్రతి రెండు సంవత్సరాలకు కౌలు 30 శాతం అదనంగా కలిపి ఇవ్వాలి. సోలార్ కంపెనీ రైతులతో కుదుర్చుకుంటున్న ఒప్పంద పత్రాలలో రైతుకు వ్యతిరేకమైన సోదర కంపెనీలకు అనుకూలమైనవి ఏవైతే ఉన్నాయో వాటిని ప్రభుత్వం రద్దు చేయాలి. రైతుల ఓట్లతో అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యేలు ఎంపీలు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్ సోలార్ కంపెనీలకు అనుకూలంగా విధానాలను రూపొందించాయి. ఈ విధానాల వల్ల రైతులకు, కూలీల కు, కౌలు రైతులకు తీవ్ర నష్టం అని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కౌలు రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం తీవ్రంగా ఖండిస్తున్నాయి. ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే ఏ ప్రభుత్వమైనా రైతులకు ప్రజలకు అనుకూలంగా చట్టాలు చేయాలి తప్ప కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలు చేయడం దుర్మార్గమని కావున సెప్టెంబర్ 24 విజయవాడలో జరిగే మహా ధర్నాలో రైతుల కూలీలు కౌలు రైతులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

# కూటమి ప్రభుత్వంలో జిల్లాకు అన్యాయం జరగనివ్వం

### ఆర్డీటీ సేవలు యధావిధిగా కొనసాగుతాయి.. ఎమ్మెల్యే దగ్గుపాటి

### మంత్రి లోకేష్ చొరవపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

### ఆర్డీటీ విషయంలో ఎలాంటి ఆందోళన వద్దన్న ఎమ్మెల్యే



అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** కూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడ్డాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఆగిపోతున్న విషయంపై అంతటా ఆందోళన ఉందన్నారు. దీనిపై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హోం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డీటీ విషయాన్ని వివరించామన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. అయితే తాజాగా దీనిపై ప్రజల్లో ఆందోళన పెరిగిపోతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్వయంగా కేంద్రంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భంలో మంత్రి లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు తాత్కాలిక పరిష్కారం కంటే శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్రంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చొరకు అనంతపురం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్డీటీ విషయంలో ?ఒక మంచి వార్త వింటారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీటీ సంస్థకు గాని, జిల్లా ప్రజలకు గాని ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# ఆర్డిటి పరిరక్షణ కమిటి ఉద్యమ కార్యాచరణకు వైసీపీ మద్దతు!





అనంతపురం అర్బన్, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో నిన్నటి దినం ప్రెస్ క్లబ్ లో జరిగిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించిన ఉద్యమ కార్యాచరణకు వైసిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఇప్పటికే ఆర్డిటి పరిరక్షణ పోరాట కార్యక్రమాలను సొంతంగా నిర్వహించడంతో పాటు,అఖిలపక్ష కమిటీ పోరాటాలకు సంఘీభావం తెలియజేసిందని,ఈరోజు వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో తీర్మానించారు. గత 56 ఏళ్లుగా అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్ డి టి కి విదేశాల నుంచి వచ్చే విరాళాలను నిలిపివేయడం సరైనది కాదని,దీని వల్ల ఇటు ఆంధ్రప్రదేశ్,అటు తెలంగాణ రాష్ట్రాల పేదలు,అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారు,మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డిటి అందించే విద్య,వైద్య సేవలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నదని,ప్రస్తుతం అవి మూతపడితాయి,వేల మంది ఉద్యోగులు బజారున పడతారు. ఇప్పటికే విద్యార్థులకు ఇస్తున్న స్కాలర్ షిప్ లు, మహిళలకు ఇస్తున్న స్వయం ఉపాధి రుణాలు,పేదలకు ఇస్తున్న వైద్య ఖర్చుల ఆర్థిక సహాయం పూర్తిగా నిలిచిపోయాయి. సత్య సాయి జిల్లాలో బత్తలపల్లి,అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం,కనేకల్ లో సుమారు 600 పడకలతో ఆసుపత్రులు నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా, మధ్యతరగతికి నామమాత్రపు పీజులతో ఖరీదైన శస్త్ర చికిత్సలు చేస్తున్నారు, అవికూడా మూతపడతాయి. బత్తలపల్లిలో శిక్షణ పొందుతున్న 50 మంది పీజీ వైద్య విద్యార్థులు,150 మంది నర్సింగ్ విద్యార్థుల భవిష్యత్తు అగమ్యగోచరం. జీతాలు ఇవ్వలేక ఇప్పటికే 50 శాతం మంది ఉద్యోగులను తొలగించారు. ఇంతటి ప్రాధాన్యతను కలిగిన ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం రాజకీయ పార్టీల ప్రథమ కర్తవ్యంగా భావించి ఉద్యమ కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొంటామని, అయితే అతి ముఖ్యమైన దసరా పండుగ ఉన్న కారణంగా ఉద్యమ కార్యాచరణలో కొన్ని మార్పులు చేసుకోవాలని, ఈనెల 29వ తేదీ కేంద్ర కార్యాలయాల ముట్టడి, పండుగ తరువాత జాతీయ రహదారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని ఆర్డిటి పరిరక్షణ కమిటీకి సూచించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి,కళ్యాణ్ దుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

# పేరు గొప్పం ఊరు దిబ్బ కూటమి పాలనలో విద్యార్థుల ఆరోగ్యం నిర్వీర్యం

- కూటమి ప్రభుత్వంలో విద్యార్థులకు త్రాగడానికి మంచినీరు లేక కలుషిత నీటితో అవస్థ
- ఉప్పునీరు - నీళ్లచారే గతి అంటున్న విద్యార్థులు
- కలెక్టర్ ఆనంద్ కి వినతిపత్రం అందజేసిన వైయస్సార్ విద్యార్థి విభాగం నేతలు
- ఆర్వో వాటర్ ప్లాంట్లను రిపేర్ చేయించాలని డిమాండ్
- కూటమి పాలనలో విద్యార్థుల ఆరోగ్యం గాలిలో దీపంలా మారింది
- విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు మీద కూటమి ప్రభుత్వం బాధ్యతారాహిత్యం
- సెలవు దినాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా విద్యాసంస్థలు నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాలు





అనంతపురం,**కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు త్రాగునిటి సౌకర్యం సరిగా లేదని,ఆర్ ఓ వాటర్ ప్లాంట్లు చెడిపోవడం వల్ల వాటి మరమ్మత్తులకి ప్రభుత్వం నిధులు కేటాయించడం లేదు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆర్ ఓ వాటర్ సిస్టమ్ ని అమర్చలేని పరిస్థితులలో కూటమి ప్రభుత్వం ఉన్నదని దీనివల్ల విద్యార్థులు పురుగులు పడిన నీళ్లు తాగాల్సిన దుస్థితి ఏర్పడిందని ఉప్పు నీటినే మంచినీరుగా త్రాగుతున్న పరిస్థితి ప్రస్తుతం జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్నది. ఇదే దుస్థితిని ప్రముఖంగా పత్రికలు ప్రచురించాయి. విద్యార్థుల దుస్థితిని తెలుసుకుని వెంటనే పరిష్కారం చేయాలని వైయస్సార్ విద్యార్థి విభాగం నాయకులతో అనంతపురం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ కలెక్టర్ ఆనంద్ కి సోమవారం వినతి పత్రం అందజేశారు. అనంతరం చంద్రశేఖర్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ త్రాగునీరు నుంచే అధిక వ్యాధులు సంక్రమించి విద్యార్థుల ఆరోగ్యం చెడిపోతుందని ఆవేదన వ్యక్తం చేసారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఇది ప్రధాన సమస్యగా ఉన్నదన్నారు. కూటమి ప్రభుత్వం గాల్లో దీపంలా విద్యార్థుల ఆరోగ్యాన్ని చూస్తున్నదని ధ్వజ మెత్తారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు మీద కూటమి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నదని కూటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. దసరా సెలవుల్లో కొన్ని విద్యా సంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా విద్యా సంస్థలని నడుపుతున్నా కూడా వాటిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ లేని చోట కొత్త వాటిని ఏర్పాటు చేయాలని కోరారు.పాత ఆర్ఓ వాటర్ ప్లాంట్ ని మరమ్మతులు చేపించాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఉప్పునీరు, పప్పుచారు తాగుతూ విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థుల ఇబ్బందుల్ని పరిష్కారం చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి,వెంకటేష్ రాయల్,ప్రధాన కార్యదర్శులు నిశాంత్ రెడ్డి,అశోక్ నగర అధ్యక్షుడు కైలాష్,నగర ప్రధాన కార్యదర్శులు ఫయాజ్, అశోక్ రాయల్, ఆదిల్,నవీన్,లోకేష్,వంశీ నాయుడు,నరేందర్ రెడ్డి,చిగండి రమేష్, రాహుల్ రెడ్డి, సాయి యాదవ్, సూర్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీ ఆరోగ్యంగా ఉంటే కుటుంబం,దేశం ఆరోగ్యంగా ఉంటుంది






అనంతపురం, **కదిలించే వార్త/ సెప్టెంబర్ 22:** సెప్టెంబర్ 17వ తేదీ నరేంద్ర మోడీ జన్మదిన పురస్కరించుకొని సేవా కార్యక్రమాలు అక్టోబర్ రెండో తేదీ వరకు ప్రతిరోజు ఒక కార్యక్రమం ఉంటుంది అందులో భాగంగా అనంతపురం నగరంలో అశోక్ నగర్ లో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు బోయ లక్ష్మణ్ అధ్యక్షతన ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కాపు



రామచంద్రారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసులు,జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వస్థనారి సశక్తి పరివార్ అభియాన్ లో భాగంగా 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2025 వరకు సచివాలయం వారీగా వైద్య శిబిరాలు నిర్వహించబడును. మహిళలందరూ ఈ వైద్య శిబిరంలో సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవలసినదిగా తెలిపారు. బడుగు బలహీన వర్గాల నుంచి వచ్చినటువంటి వారు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ని సామాన్యుల కష్టాలు వారు చిన్న వయసులో చూశారు కాబట్టి ఈరోజు దేశంలో ఉన్నటువంటి మాతృమూర్తులు అందరూ కూడా ఆరోగ్యంగా ఉండి నట్లయితే ఆ కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని కుటుంబం ఆరోగ్యంగా ఉంటే దేశం కూడా ఆరోగ్యంగా ఉంటుందని వారు సూచన మేరకు దేశవ్యాప్తంగా 20 కోట్ల మంది పైగా మాతృమూర్తులకు అన్ని స్క్రీనింగ్ టెస్ట్ లు నిర్వహించాలని భారత ప్రభుత్వం లక్ష్యాన్ని తీసుకున్నారని ఈ క్యాంపు లను సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ శిబిరమునందు అసంక్రమిత వ్యాధులైన బిపి, షుగర్, క్యాన్సర్ కోసం మహిళలకు స్క్రీనింగ్, కిశోర బాలికలకు ఆరోగ్య పరీక్షలు, క్షయ వ్యాధి స్క్రీనింగ్, గర్భిణీ స్త్రీలకు మధుమేహము, హైపర్ టెన్షన్, రక్తహీనత పరీక్షలు చేయడ మైనది, అవసరమైన వారికి మందులు మాత్రలు ఇవ్వడమైనది అలాగే ప్రమాదకరమైన స్థాయి వారిని గుర్తించి జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేయడ మైనది అని తెలిపారు.ఈ సందర్భంగా వైద్యాధికారి క్యాన్సర్ నివారణ కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సీనియర్ నాయకులు కుల్లాయప్ప, చక్రధర్ యాదవ్, మాగిశెట్టి చంద్రశేఖర్, రవికుమార్, వీరనారాయణ, కాటమయ్య,సాయి వివేక్, యువరాజ్, మాజీ రాష్ట్ర కార్యకర్త సభ్యురాలు దేవి రెడ్డి లక్ష్మీదేవి, నేషనల్ కౌన్సిల్ నెంబర్ రత్నయ్య,జిల్లా ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, పామిశెట్టి నాగరాజు, మారుతి గోవింద ప్రసాద్, ఐటీ సెల్ జిల్లా కన్వీనర్ భీమశేఖర్, ఆనంద్, శివ, నాగరాజు, తేజేశ్వర్ రెడ్డి, రాజశేఖర్,గోవర్ధన్,రాజేష్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఈ విషయాలు తెలుసుకోకుండా ఈవీ కొంటే.. ఇబ్బందులు తప్పవు!

ప్రస్తుతం ఈవీల ట్రెండ్ నడుస్తోంది. సిటీల్లోనే కాకుండా టౌన్స్ లో ఉండేవాళ్లు కూడా మెల్లగా పెట్రోల్ స్కూటీలకు బదులు ఈవీలకు షిఫ్ట్ అవుతున్నారు. అయితే కొత్తగా ఈవీ కొనాలనుకునే వాళ్లు తప్పకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి లేకపోతే ఇబ్బందలు పడాల్సి ఉంటుంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.ప్రస్తుతం దేశంలో సుమారు 56 లక్షల ఈవీలు నడుస్తున్నాయని ఒక అంచనా.పెట్రోల్ ఖర్చు కలిసొస్తుందని లేదా నడపడానికి ఈజీగా ఉంటందున్న ఉద్దేశంతో చాలామంది ఈవీలు తీసుకుంటున్నారు. పైగా మార్కెట్లోకూడా రకరకాల ఈవీలు అందుబాటులో ఉన్నాయి. అయితే పెట్రోల్ బండి నుంచి ఎలక్ట్రిక్ బండికి మారేవాళ్లు ఈవీల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవేంటంటే..ఇంజిన్ కాదు మోటర్పెట్రోల్ బండి వాడకానికి ఈవీల వాడకానికి చాలా తేడా ఉంటుంది. ముఖ్యంగా మీరు గమనించాల్సింది. ఇందులో ఉండేది ఇంజిన్ కాదు, మోటర్. అంటే కరెంట్ తో పనిచేసే మోటర్.. దీని పికప్, బ్రేకింగ్, స్పీడ్ పెట్రోల్ బండికి భిన్నంగా ఉంటాయి. కొనేముందు ఒకసారి టెస్ట్ రైడ్ చేసి మీకు సూట్ అవుతుందో లేదో చెక్ చేసుకుంటే మంచిది.రేంజ్ ను బట్టి నడపాలిఎలక్ట్రిక్ వాహనాల్లో ఉండే మరో తేడా.. రేంజ్. ఈవీలు వాడాలనుకునేవాళ్లు అది వేసుకుని ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లలేరని తెలుసుకోవాలి. ఈవీ ఛార్జింగ్ ను బట్టి ఎన్ని కిలోమీటర్లు వెళ్తుంది అనేది డిసైడ్ అయ్యి ఉంటుంది. మామూలు బైక్ నడిపేటప్పుడు కిలోమీటర్ల గురించిన ఆలోచన ఉండదు. కానీ ఈవీ విషయంలో అలా కాదు, ఎప్పటికప్పుడు రేంజ్ ను గమనిస్తూ నడపాల్సి ఉంటుంది. దీనికి అలవాటు అవ్వడానికి కొంత సమయం పడుతుంది.చెప్పినంత రేంజ్ రాదుఈవీల రేంజ్ విషయంలో గుర్తుంచుకోవాల్సిన మరో విషయం కంపెనీ చెప్పిన రేంజ్.. రియల్ లైఫ్ లో రాదు. కంపెనీ ఫుల్ ఛార్జ్ కు 120 కిలోమీటర్లు అని చెప్తే.. అందులో సగం అంటే సుమారు 60 నుంచి 70 మాత్రమే రియల్ రేంజ్ అని గుర్తుంచుకోవాలి. ఇది కూడా మీరు వెళ్లే స్పీడ్ రోడ్ కండిషన్ ను బట్టి మారుతుంటుంది.బ్యాటరీ ముఖ్యంఇకపోతే ఈవీలో ఉండే బ్యాటరీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దాని వ్యారెంటీని ఎప్పటికప్పుడు రిన్యువల్ చేయిస్తూ ఉండాలి. లేకపోతే బ్యాటరీ మార్చుకోడానకి 60 నుంచి 80 వేల వరకూ అవుతుంది.దూరాలు వెళ్లలేరుఈవీలు వాడేవాళ్లు దూరాలు వెళ్లాలంటే మధ్యలో ఛార్జింగ్ పెట్టుకునేందుకు వీలుందేమో చూసుకోవాలి. ఈవీ ఛార్జ్ అయిపోయి మధ్యలో ఆగిపోతే తోసుకెళ్లడం తప్ప మరో దారి ఉండదు. కాబట్టి ఛార్జింగ్ స్టేషన్స్ ను చుసుకుని లాంగ్ జర్నీస్ ప్లాన్ చేసుకోవాలి.మెయింటెనెన్స్ ఇలా..ఇకపోతే ఈవీల మెయింటెనెన్స్ డిఫరెంట్ గా ఉంటుంది. దీని సర్వీస్ కాస్ట్ ఎక్కువ. అలాగే బ్యాటరీ ఎప్పుడూ పూర్తిగా జీరో కాకుండా చూసుకోవాలి. ఎండకు వానకు దూరంగా ఉంచాలి. అలాగే ఇవి రిపేర్ వస్తే.. ఎక్కడపడితే అక్కడ చేయించే వీలుండదు. సర్టిఫైడ్ టెక్నీషియన్ దగ్గరకే వెళ్లాలి. ఈ విషయాలు తెలుసుకోకుండా ఈవీ కొంటే.. ఇబ్బందులు తప్పవు!ప్రస్తుతం ఈవీల ట్రెండ్ నడుస్తోంది. సిటీల్లోనే కాకుండా టౌన్స్ లో ఉండేవాళ్లు కూడా మెల్లగా పెట్రోల్ స్కూటీలకు బదులు ఈవీలకు షిఫ్ట్ అవుతున్నారు. అయితే కొత్తగా ఈవీ కొనాలనుకునే వాళ్లు తప్పకుండా కొన్ని విషయాలు తెలుసుకోవాలి లేకపోతే ఇబ్బందలు పడాల్సి ఉంటుంది. అవేంటో ఇప్పుడు చూద్దాం.రాతీఅఅబప్రస్తుతం దేశంలో సుమారు 56 లక్షల ఈవీలు నడుస్తున్నాయని ఒక అంచనా.పెట్రోల్ ఖర్చు కలిసొస్తుందని లేదా నడపడానికి ఈజీగా ఉంటందున్న ఉద్దేశంతో చాలామంది ఈవీలు తీసుకుంటున్నారు. పైగా మార్కెట్లోకూడా రకరకాల ఈవీలు అందుబాటులో ఉన్నాయి. అయితే పెట్రోల్ బండి నుంచి ఎలక్ట్రిక్ బండికి మారేవాళ్లు ఈవీల గురించి కొన్ని విషయాలు తెలుసుకోవాలి. అవేంటంటే..ఇంజిన్ కాదు మోటర్పెట్రోల్ బండి వాడకానికి ఈవీల వాడకానికి చాలా తేడా ఉంటుంది. ముఖ్యంగా మీరు గమనించాల్సింది. ఇందులో ఉండేది ఇంజిన్ కాదు, మోటర్. అంటే కరెంట్ తో పనిచేసే మోటర్.. దీని పికప్, బ్రేకింగ్, స్పీడ్ పెట్రోల్ బండికి భిన్నంగా ఉంటాయి. కొనేముందు ఒకసారి టెస్ట్ రైడ్ చేసి మీకు సూట్ అవుతుందో లేదో చెక్ చేసుకుంటే మంచిది.రేంజ్ ను బట్టి నడపాలిఎలక్ట్రిక్ వాహనాల్లో ఉండే మరో తేడా.. రేంజ్. ఈవీలు వాడాలనుకునేవాళ్లు అది వేసుకుని ఎక్కడికి పడితే అక్కడికి వెళ్లలేరని తెలుసుకోవాలి. ఈవీ ఛార్జింగ్ ను బట్టి ఎన్ని



కిలోమీటర్లు వెళ్తుంది అనేది డిసైడ్ అయ్యి ఉంటుంది. మామూలు బైక్ నడిపేటప్పుడు కిలోమీటర్ల గురించిన ఆలోచన ఉండదు. కానీ ఈవీ విషయంలో అలా కాదు, ఎప్పటికప్పుడు రేంజ్ ను గమనిస్తూ నడపాల్సి ఉంటుంది. దీనికి అలవాటు అవ్వడానికి కొంత సమయం పడుతుంది.చెప్పినంత రేంజ్ రాదుఈవీల రేంజ్ విషయంలో గుర్తుంచుకోవాల్సిన మరో విషయం కంపెనీ చెప్పిన రేంజ్.. రియల్ లైఫ్ లో రాదు. కంపెనీ ఫుల్ ఛార్జ్ కు 120 కిలోమీటర్లు అని చెప్తే.. అందులో సగం అంటే సుమారు 60 నుంచి 70 మాత్రమే రియల్ రేంజ్ అని గుర్తుంచుకోవాలి. ఇది కూడా మీరు వెళ్లే స్పీడ్ రోడ్ కండిషన్ ను బట్టి మారుతుంటుంది.బ్యాటరీ ముఖ్యంఇకపోతే ఈవీలో ఉండే బ్యాటరీ విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. దాని వ్యారెంటీని ఎప్పటికప్పుడు రిన్యువల్ చేయిస్తూ ఉండాలి. లేకపోతే బ్యాటరీ మార్చుకోడానకి 60 నుంచి 80 వేల వరకూ అవుతుంది.దూరాలు వెళ్లలేరుఈవీలు వాడేవాళ్లు దూరాలు వెళ్లాలంటే మధ్యలో ఛార్జింగ్ పెట్టుకునేందుకు వీలుందేమో చూసుకోవాలి. ఈవీ ఛార్జ్ అయిపోయి మధ్యలో ఆగిపోతే తోసుకెళ్లడం తప్ప మరో దారి ఉండదు. కాబట్టి ఛార్జింగ్ స్టేషన్స్ ను చుసుకుని లాంగ్ జర్నీస్ ప్లాన్ చేసుకోవాలి. మెయింటెనెన్స్ ఇలా..ఇకపోతే ఈవీల మెయింటెనెన్స్ డిఫరెంట్ గా ఉంటుంది. దీని సర్వీస్ కాస్ట్ ఎక్కువ. అలాగే బ్యాటరీ ఎప్పుడూ పూర్తిగా జీరో కాకుండా చూసుకోవాలి. ఎండకు వానకు దూరంగా ఉంచాలి. అలాగే ఇవి రిపేర్ వస్తే.. ఎక్కడపడితే అక్కడ చేయించే వీలుండదు. సర్టిఫైడ్ టెక్నీషియన్ దగ్గరకే వెళ్లాలి.

# ధరలు తగ్గినా ఇంకా పాత ధరలకే అమ్ముతున్నారా? ఇలా ఫిర్యాదు చేయండి.. కేంద్రం కొత్త వ్యవస్థ

జీఎస్‌టి రేటు తగ్గింపు వల్ల వస్తువులు ప్రయోజనం పొందుతున్నాయా లేదా ఎక్కడ సమ్మతి జరుగుతుందో గుర్తించడంలో వినియోగదారులకు ఫిర్యాదు పోర్టల్ ప్రారంభించడం సహాయపడుతుందని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. ఇది రిటైల్ స్థాయిలో పన్ను సంస్కరణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది..శరన్నవరాత్రి సెప్టెంబర్ 22, 2025న ప్రారంభమైంది. ఈ రోజున కొత్త రేట్లు కూడా అమల్లోకి వచ్చాయి. దీని వలన షాంపూ, సబ్బు, బేబీ ఉత్పత్తులు, జీవిత, ఆరోగ్య బీమా, మరిన్ని వంటి అనేక రోజువారీ వస్తువులు చౌకగా ఉంటాయి. దేశవ్యాప్తంగా ఏకరీతి అమలును నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. తత్ఫలితంగా %+ూ% సంబంధిత ఫిర్యాదులను దాఖలు చేయడానికి ఒక పోర్టల్ ప్రారంభించింది. జీఎస్టీ సంస్కరణల తర్వాత అందుబాటులో ఉన్న కొత్త రేట్లు, బిల్లింగ్, డిస్కౌంట్లకు సంబంధించి మీరు మీ ఫిర్యాదు చేయవచ్చు.ఇది కూడా చదవండి: %హాఋతీ ుజం%: కళ్లు చెదిరే ఆఫర్లు.. 70 శాతం డిస్కౌంట్‌తో స్మార్ట్ టీవీలు!మీ ఫిర్యాదును ఇక్కడ నమోదు చేయండి:ఐదేళ్లు కడితే చాలు.. జీవితాంతం నెల నెలా రూ.15 వేలు.. బెస్ట్ పాలసీకొత్త వ్యవస్థ కింద జీఎస్టీ సంబంధిత ఫిర్యాదులను నమోదు చేయడానికి జాతీయ వినియోగదారుల హెల్ప్‌లైన్ ఇంటిగ్రేటెడ్ గ్రీవెన్స్ రిడ్రెసల్ మెకానిజం ( పోర్టల్‌లో ఒక ప్రత్యే కేటగిరిని సృష్టించారు. ఇది ఆటోమొబైల్, బ్యాంకింగ్, ఇ-కామర్స్ వంటి రంగాలను కవర్ చేసే ఉప-వర్గాలను కూడా కలిగి ఉంది.ఇది కూడా చదవండి: : ఐదేళ్లు కడితే చాలు.. జీవితాంతం నెల నెలా రూ.15 వేలు.. అద్భుతమైన పాలసీ!మీ పాయింట్‌ను కాల్ లేదా %హామీ% ద్వారా..మీరు మీ ఫిర్యాదులను టోల్-ఫ్రీ నంబర్ 1915, యాప్, వెబ్ పోర్టల్, %ఔష్టుఫ్రాూజూజూ, ూమీ%, ఇమెయిల్ లేదా ఉమాంగ్ యాప్ ద్వారా కూడా నమోదు చేసుకోవచ్చు. ఈ సేవ హిందీ, ఇంగ్లీష్, తమిళం, బెంగాలీ, గుజరాతీ, అస్సామీలతో సహా 17 ప్రాంతీయ భాషలలో అందుబాటులో ఉంది. మీ ఫిర్యాదు దాఖలు చేసిన తర్వాత మీకు ఒక ప్రత్యేకమైన డాకెట్ నంబర్ అందుకుంటారు. ఇది మీ ఫిర్యాదు పురోగతిని ట్రాక్ చేయడానికి మిమ్మల్ని అనుమతిస్తుంది. సకాలంలో పరిష్కారాన్ని నిర్ధారించడానికి డేటా సంబంధిత కంపెనీ, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ఇతర నియంత్రణ సంస్థలతో పంచుకుంటారు. ఇది కూడా చదవండి: రూ.189 ప్లాన్‌తో రీఛార్జ్ చేసుకుంటే రూ.17 వేల విలువైన ప్రయోజనాలు! జిఎస్‌టి రేటు తగ్గింపు వల్ల వస్తువులు ప్రయోజనం పొందుతున్నాయా లేదా ఎక్కడ సమ్మతి జరుగుతుందో గుర్తించడంలో వినియోగదారులకు ఫిర్యాదు




పోర్టల్ ప్రారంభించడం సహాయపడుతుందని పరిశ్రమ నిపుణులు అంటున్నారు. ఇది రిటైల్ స్థాయిలో పన్ను సంస్కరణను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వీలు కల్పిస్తుంది. అదనంగా ప్రభుత్వం మరొక పోర్టల్‌ను ప్రారంభించింది. ఇక్కడ మీరు అమలుకు ముందు, తరువాత ధరలను పోల్చవచ్చు. ఇది ప్రతి వస్తువుపై మీరు ఎంత ఆదా చేస్తారో మీకు ఒక ఆలోచన ఇస్తుంది. మీరు ప్రభుత్వం సృష్టించిన వెబ్‌సైట్ ని సందర్శించవచ్చు. ఈ పోర్టల్‌లో ఆహార పదార్థాలు, గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్, స్నాక్స్, మరిన్ని వంటి వివిధ వర్గాలు కూడా ఉన్నాయి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt) APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur. ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710